తిరుపతి - చిత్తూరు

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

30 ఏళ్ల ప్రస్థానం వార్షికోత్సవం 1996 - 2026

# ఉద్యోగులకు అండగా నిలుస్తాం

## - మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి భరోసా



మాజీ మంత్రి పెద్దిరెడ్డితో రాష్ట్ర వైఎస్ఆర్‌టిఎ వర్కింగ్ ప్రెసిడెంట్ వి.రెడ్డిశేఖర్‌రెడ్డి

చిత్తూరు, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు అండగా నిలుస్తామని మాజీ మంత్రి, పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర వైఎస్ఆర్ టీచర్స్ అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ వి.రెడ్డిశేఖర్‌రెడ్డి ఆదివారం మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని ఆయన నివాసంలో కలిసి కూటమి ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయులపై అనుసరిస్తున్న వైఖరిని వివరించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ ఉద్యోగులను భయపెట్టడానికి సంఘ నాయకులను సస్పెండ్ చేయడం దారుణం అన్నారు. సచివాలయ ఉద్యోగులు ఆదివారం తమ న్యాయపరమైన డిమాండ్ల పరిష్కారం కోసం శాంతియుతంగా తలపెట్టిన ధర్నాను విఫలం చేయడానికి పోలీసు లాఠీ చార్జీ, అరెస్టు చేయడం కూటమి ప్రభుత్వం నిరంకుశ వైఖరికి నిదర్శనం అని ఆరోపించారు. సిఎం చంద్రబాబునాయుడు ఉద్యోగులపై అన్ని రకాల నిర్బంధాలను ప్రయోగిస్తున్నారని మండి పడ్డారు. కూటమి ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయులపై ఎన్నిక ఆంక్షలు పెట్టినా సచివాలయ ఉద్యోగులు ఛలో విజయవాడ కార్యక్రమాన్ని విజయవంతం చేశారని తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికైనా కళ్ళు తెరిచి సచివాలయ ఉద్యోగుల న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించాలన్నారు.

## ఎన్నికల సమరానికి...

# వైఎస్ఆర్‌సి పార్టీ సిద్ధం

- నిత్యావసర సరుకుల ధరలు పెరిగి ప్రజలు ఇబ్బందులు
- అధికార దుర్వినియోగం
- డీఎస్సీ నియామకాల్లో అక్రమాలు
- కూటమిపై పెద్దిరెడ్డి ఘాటైన విమర్శలు



సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్ఆర్‌సిపి నాయకులు

తిరుపతి రూరల్, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త : స్థానిక సంస్థల ఎన్నికల దిశగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కదలికలు వేగం పుంజుకున్నాయి. తిరుపతిలో జరిగిన ఉమ్మడి చిత్తూరు జిల్లా వైసీపీ కీలక సమావేశం రాజకీయంగా చర్చనీ యాంశమైంది. పార్టీ రీజనల్ కోఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, జిల్లా అధ్యక్షుడు భూమన కరుణాకర్ రెడ్డి హాజరై శ్రేణులకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. కూటమి పాలనపై పెద్దిరెడ్డి తీవ్ర విమర్శలు గుప్పించారు. గత 27 నెలల్లో పార్టీ కార్యకర్తలు, సోషల్ మీడియా యాక్టివిస్టులపై పెద్ద ఎత్తున కేసులు నమోదు చేసి భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. అధికార దుర్వినియోగంతో వేధింపులు పెరిగాయని, ప్రజాస్వామ్యాన్ని పక్కనబెట్టి పోలీసు వ్యవస్థను రాజకీయాలకు ఉపయోగిస్తున్నారన్నారు. మునిసిపల్, మండల ఎన్నికల నిర్వహణపై ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాల్లో రాజకీయ ప్రయోజనాలే దాగి ఉన్నాయని వ్యాఖ్యానించారు. ప్రజల తీర్పును ఎదుర్కొనే ధైర్యం లేక అధికార యంత్రాంగాన్ని ఆయుధంగా మార్చుకుంటున్నారని మండిపడ్డారు. ఈ తరహా చర్యలను వైసీపీ ధీటుగా ఎదుర్కొంటుందని స్పష్టం చేశారు. నిత్యావసర సరుకుల ధరలు పెరిగి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం హామీల అమలులో విఫలమైందని విమర్శించారు. ఎలినినో పేరుతో కారణాలు చెప్పి ముందస్తు చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. అభివృద్ధి కంటే ప్రచారానికే ప్రాధాన్యం ఇస్తోందని వ్యాఖ్యానించారు. జగన్ ప్రభుత్వంలో సచివాలయ వ్యవస్థ ద్వారా లక్షలాది ఉద్యోగాలు కల్పించామని గుర్తుచేసిన ఆయన, ప్రస్తుతం ఉద్యోగులు సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు. "ఛలో విజయవాడ" వంటి కార్యక్రమాల అణిచివేతను తప్పుబట్టారు. వైసీపీ అధికారంలోకి వస్తే ఉద్యోగులకు పూర్తి భరోసా కల్పిస్తామని హామీ ఇచ్చారు. డీఎస్సీ నియామకాలపై కూడా సందేహాలు వ్యక్తం చేస్తూ, టీటీ రిజర్వేషన్ల విషయంలో గతంలో టీడీపీ వైఖరిని ప్రస్తావించారు. కుప్పం పర్యటనలపై అడ్డంకులు సృష్టిస్తున్నారని ఆరోపిస్తూ, ప్రజాస్వామ్యంలో ఎవ్వరిని అడ్డుకోలేరని తెలిపారు. కుప్పంలో గెలుపుపై అనిశ్చితి నెలకొంది అంటూ రాజకీయ సవాల్ విసిరారు. రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని అభ్యర్థుల ఎంపికలో జాగ్రత్తలు తీసుకోవాలని, గ్రామ స్థాయి నుంచి బలమైన పార్టీ నిర్మాణం చేపట్టాలని శ్రేణులకు పిలుపునిచ్చారు. సమావేశంలో మాజీ మంత్రి నారాయణస్వామి, మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి, పార్టీ నేతలు పాల్గొన్నారు.

## సూర్య ప్రభవాహనంపై ...

# అలరించిన విఘ్ననాధుడు

- మూలవిరాట్‌కు వేదపండితుల మంత్రోచ్ఛారణ నడుమ పంచామృతాభిషేక
- పురవీధుల్లో విహరిస్తూ భక్తులకు దివ్య దర్శనం



సూర్యప్రభ వాహనంపై ఊరేగుతున్న గణనాధుడు

కాణిపాకం, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త: కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానంలో జరుగుతున్న స్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం ఉభయదేవేరులతో కలసి విఘ్ననాధుడు సూర్యప్రభ వాహనంపై కాణిపాకం గ్రామ పురవీధుల్లో విహరిస్తూ భక్తులకు దివ్య దర్శనమిచ్చారు. ఆలయంలో జరుగుతున్న స్వామివారి బ్రహ్మోత్సవాల ప్రత్యేక ఉత్సవాలలో భాగంగా ఆదివారం రాత్రి సూర్యప్రభవాహన సేవను అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి కీ॥శే॥శ్రీమతి రాజమ్మ అండ్ కీ॥శే॥ సి.రాజశేఖర్ నాయుడు కుమారులు, సి.ఇంద్రసేననాయుడు, అండ్ శ్రీ సి.లక్ష్మీపతినాయుడు, 44 బొమ్మసముద్రం వారు ఉభయదారులుగా వ్యవహరించారు. వారు ఉదయం వరుస ఉభయం తీసుకురాగా అర్చకస్వాములు స్వామివారి మూలవిరాట్‌కు వేదపండితుల మంత్రోచ్చారణ నడుమ పంచామృతాభిషేకంను నిర్వహించి వివిధ రకాల పుష్పాలతో శోభాయమానంగా అలంకరించి దూప,దీప నైవేద్యాలను సమర్పించి భక్తులకు దర్శనం కల్పించారు. అలాగే రాత్రి అలంకార మండపంలో స్వామివారు ఉభయదేవేరులతో కలసి వేదపండితులు మం త్రోచ్చారణ నడుమ అర్చక స్వాముల పూజలందుకున్న అనంతరం వివిధ రకాల పరిమళ పుష్పాలతో దేధీప్యమానంగా అలంకరించిన సూర్యప్రభ వాహనంపై అధిరోహించి పలు రకాల సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శనల నడుమ కాణిపాకం గ్రామ పురవీధుల్లో విహరిస్తూ భక్తులకు అభయహస్తం అందించారు. ఈకార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ వి.మణినాయుడు,ఈఓ కె.పెంచల కిషోర్, ఆలయ ప్రధాన అర్చకులు సోమశేఖర్ గురుకుల్, స్థానాచార్యులు పణిస్వామి, ఏఈఓలు రవీంద్రబాబు, ధనపాల్,ఆలయ సూపరెండెంట్‌లు వాసు, కోదండపాణి, టెంపుల్ ఇన్స్‌పెక్టర్‌లు బాలాజినాయుడు, రవిలతో పాటు ఉత్సవ ఉభయదారులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తి పట్టణానికి తప్పిన నీటి గండం!

# సమ్మర్ స్టోరేజ్ నీటితో కళ కళ

### -ఎల్‌నీనో ఉన్నా ముందు జాగ్రత్తతో మంచినీరు



సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులో జలకళ

శ్రీకాళహస్తి సెప్టెంబర్ 27 ప్రభాతవార్త: శ్రీకాళహస్తి పట్టణ ప్రజలకు మరో ఐదు నెలల పాటు మంచినీటి పాట్లు ఉండవు.ఎల్‌నీనో ప్రభావం తీవ్రంగా ఉన్నా శ్రీకాళహస్తి మున్సిపల్ ప్రాంతంలోని ప్రజలకు మంచినీటి సమస్య గండం తప్పినట్లే.నాడు శాసనసభ్యుడుగా ఉన్న బబొజ్జల గోపాలకృష్ణారెడ్డి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని సమ్మర్‌స్టోరేజ్ ట్యాంక్‌ను నిర్మించాలని భావించారు. ప్రస్తుతం జ్ఞాన ప్రసూనాంబ రిజర్వాయర్ నిర్మించిన స్థలం నాడు క్వారీలు. ఇక్కడ కైలాసగిరుల్లో కురిసిన వర్షపు నీటిని నింపుకొనుటకు ప్రణాళిక రూపొం దించారు. సమ్మర్‌స్టోరేజ్ ట్యాంక్‌ను నిర్మించారు.అయితే తరువాత చెన్నైకు తెలుగుగంగను (తాగునీరు) అందించటం శ్రీకాళహస్తి ప్రజలకు వరంగా మారింది. శ్రీకాళహస్తి పట్టణ ప్రజల దాహార్తిని తీర్చుటకు శాశ్వత పరిష్కారంగా నాటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును ఒప్పించి 0.75 టిఎంసిల నీటిని తెలుగుగంగ నుంచి సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్‌లోకి పంపింగ్ చేసుకొనుటకు అధికారికవాటా సాధించారు. దాంతో ఎంత ఎండా కాలం అయినా శ్రీకాళహస్తి ప్రజలకు మంచినీటి సమస్య లేకుండా చేసిన జలదాత గోపాలకృష్ణారెడ్డి. అనుమతించిన జల ప్రదాత చంద్రబాబునాయుడు.నేడు ఎంత వేసవి అయినా శ్రీకాళహస్తికి మంచినీటిని సమస్యలేకుండా ఉన్నారంటే అది కేవలం తెలుగుగంగ పుణ్యమే.

**ఐదునెలలకు సరిపడ్డ నీరు:**

ప్రభుత్వం తెలుగుగంగను నిలిపివేయటంతో సోమవారం కమిషనర్ కె.వి కృష్ణారెడ్డి, డిఇఇ రవిప్రకాష్‌లు సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్‌ను పరిశీలించారు. ప్రాజెక్టులో నీటి మట్టం ఎంత ఉందనే అంశాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా ఇద్దరు మాట్లాడుతూ ప్రాజెక్టు సామర్థ్యం 2200 ఎంఎల్‌టిలు కాగా సోమవారానికి 1760 ఎంఎల్‌టిలు నిల్వ ఉంది. ఈ సందర్భంగా వారు 'ప్రభాతవార్త'తో మాట్లాడుతూ ఒక రోజుకు శ్రీకాళహస్తి పట్టణ ప్రజల అవసరాలకు 15 ఎంఎలటిలు అవసరం కాగా ప్రాజెక్టు నుంచి 8.5 ఎంఎల్‌టిల నీటిని డ్రా చేస్తున్నట్లు వివరించారు.మిగిలిన నీటిని చేతి బోర్లు, పవర్ బోర్లు ద్వారా అందిస్తున్నట్లు వివరించారు. పట్టణంలో ప్రభుత్వం తరఫున చేతి బోర్లు 198 ఉన్నాయనిపవర్ బోర్లు 48 ఉన్నాయని వాటి ద్వారా 2.65 ఎంఎల్‌టిల నీటిని అందిస్తున్నట్లు వివరించారు. ఇక మిగిలిన నీటిని వినియోగదారులు తమ సొంత బోర్లు నుంచి సుమారు 3.5ఎంఎల్‌టిలు నీటిని అందిస్తున్నట్లు అధికారులు వివరించారు.ఈ నేపథ్యంలో ప్రస్తుతం ఉన్న మంచినీటి గణాంకాల ప్రకారం సుమారు 150రోజుల పాటు పూర్తిగా నీటిని అందించవచ్చునని కమిషనర్ కృష్ణారెడ్డి, డిఇఇ రవి ప్రకాష్‌లు వివరించారు. ప్రజలు మంచినీటి కోసం ఆందోళన పడాల్సి న అవసరం లేదన్నారు.

# ఎవరి వాటా ఎంత!

- మున్సిపల్ ఎన్నికల్లో పోటీకి కూటమి పార్టీల నాయకులు మల్లగుల్లాలు
- ఒక మేయర్ లేదా మున్సిపల్ ఛైర్మన్ పదవి ఆశిస్తున్న జనసేన
- 30 శాతం కార్పొరేటర్లు, కౌన్సిలర్ స్థానాల కోసం జనసేన, బిజెపి పట్టు

చిత్తూరు, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త: మున్సిపల్ ఎన్నికలకు రంగం సిద్ధం అవుతున్న నేపథ్యంలో అధికార కూటమి పార్టీలో భాగస్వామ పార్టీలుగా వున్న జనసేన, బిజెపిలు మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేయడానికి తమ వాటా ఎంత! అనే విషయంలో సందిగ్ధత ఎదుర్కొంటున్నాయి. 2024 అసెంబ్లీ ఎన్నికల్లో కూటమిలో ప్రధాన భాగస్వామ్య పార్టీగా వున్న తెలుగుదేశం పార్టీ భాగస్వామ్య పార్టీలైన జనసేన, బిజెపిలకు పరిమిత సంఖ్యలో అసెంబ్లీ స్థానాలు మాత్రమే కేటాయించింది. అసెంబ్లీ ఎన్నికల ప్రచార సమయంలోనే జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ అసెంబ్లీ స్థానాల్లో జనసేన, బిజెపిలకు తక్కువ స్థానాలు దక్కినా, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేన, బిజెపిలకు ఎక్కువ సీట్లు లభిస్తాయని పేర్కొన్నారు. ఈ మేరకు రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 17 మున్సిపల్ కార్పొరేషన్లు వుండగా ఇందులో రాయలసీమ జిల్లాల్లో ఐదు మున్సిపల్ కార్పొరేషన్లు వున్నాయి. రాయలసీమ జిలాల్లోని మున్సిపల్ కార్పొరేషన్లలో ఏదేని ఒక మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పదవిని జనసేన ఆశిస్తోంది. కడప, అనంతపురం, కర్నూలు, చిత్తూరు, తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్లు వున్నాయి. ప్రస్తుతం తిరుపతి నుండి జనసేన పార్టీ తరపున అరణి శ్రీనివాసులు వుండటంతో ఈ స్థానంను తెలుగుదేశం జనసేనకు కేటాయించే అవకాశం లేదు. చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్‌లో సైతం బలిజ సామాజిక వర్గానికి చెందిన వారు ఎక్కువ సంఖ్యలో వుండటం, ఇది వరకు ప్రజారాజ్యం తరపున చిత్తూరు నుండి ప్రస్తుత తిరుపతి ఎమ్మెల్యే అరణి శ్రీనివాసులు పోటీ చేసి స్వల్ప తేడాతో ఓడిపోవడంతో ప్రస్తుత మున్సిపల్ ఎన్నికల్లో చిత్తూరు మేయర్ స్థానంను జనసేన పార్టీకి కేటాయించాలని ఆ పార్టీ డిమాండ్ చేసే అవకాశం కన్పిస్తోంది. ఒకవేళ మేయర్ స్థానం జనసేన పార్టీకి దక్కకుంటే ఏదేని మున్సిపాల్టీలో ఛైర్మన్ స్థానం తన పార్టీకి కేటాయిస్తారని ఆ పార్టీ నాయకత్వం ఆశిస్తోంది. మరోవైపు మున్సిపల్ ఎన్నికల్లో కూటమిలో భాగస్వామ్య పార్టీలైన జనసేన, బిజెపిలు తమకు మున్సిపల్ ఎన్నికల్లో 30 శాతం మేరకు కార్పొరేటర్, కౌన్సిలర్ స్థానాలు కేటాయించాలని డిమాండ్ చేసే అవకాశం కన్పిస్తోంది. అంటే చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్‌లో ప్రస్తుతం 50 డివిజన్లు వుండగా జరుగనున్న మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో ఈ సంఖ్య 60 డివిజన్లకు పెరగనుంది. అంటే జనసేన, బిజెపి పార్టీలో చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో తమ పార్టీ అభ్యర్థులకు 18 డివిజన్ల మేరకు కేటాయించాలని కూటమిలో ప్రధాన భాగస్వామ్య పార్టీ తెలుగుదేశంను డిమాండ్ చేయనున్నట్లు తెలుస్తోంది. అలాగే కుప్పం మున్సిపాల్టీలో ప్రస్తుతం 25 మున్సిపల్ వార్డులు వుండగా జరుగనున్న మున్సిపల్ ఎన్నికల్లో కుప్పం మున్సిపాల్టీలో వార్డుల సంఖ్య 32కు చేరనున్నాయి. అంటే కుప్పం మున్సిపాల్టీలో కూటమి భాగస్వామ్య పార్టీలైన జనసేన, బిజెపిలు 10 కౌన్సిలర్ స్థానాలను కోరాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. అలాగే పలమనేరు మున్సిపాల్టీలో సైతం జరుగనున్న మున్సిపల్ ఎన్నికల్లో కూటమిలోని భాగస్వామ్య పార్టీలైన జనసేన, బిజెపి పార్టీలు 10 కౌన్సిలర్ స్థానాలను కేటాయించాలని కోరనున్నట్లు తెలుస్తోంది. అయితే కూటమిలో ప్రధాన భాగస్వామ్య పార్టీ అయిన తెలుగుదేశం మున్సిపల్ ఎన్నికల్లో సైతం భాగస్వామ్య పార్టీలైన జనసేన, బిజెపిలకు అసెంబ్లీ ఎన్నికల్లో కేటాయించిన తరహాలోనే తక్కువ సీట్లు కేటాయించాలని భావిస్తున్నట్లు సమాచారం. ఈ విషయంపై కూటమి పార్టీల్లో ప్రధాన భాగస్వామ్య పార్టీ అయిన తెలుగుదేశం పార్టీ వద్ద స్పష్టమైన లెక్కలు వున్నాయని ఈ లెక్కల మేరకు ఎక్కడ కూటమి భాగస్వామ్య పార్టీలైన జనసేన, బిజెపిలకు క్షేత్ర స్థాయిలో బలం వుందో అక్కడ మాత్రమే కార్పొరేటర్, వార్డు స్థానాలను కేటాయించి మిగిలిన మెజార్టీ స్థానాల్లో తెలుగుదేశం పార్టీ తరపున అభ్యర్థులను నిలబెట్టి మున్సిపల్ ఎన్నికల్లో సైతం అసెంబ్లీ ఎన్నికల తరహా ఫలితాలు వచ్చే విధంగా వ్యూహాలు రచించి అమలు చేయాలని భావిస్తోంది. ఈ మేరకు మున్సిపల్ ఎన్నికల్లో అధికార కూటమిలో భాగస్వామ్య పార్టీలుగా వున్న తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీలు ఏ విధంగా సీట్లు సర్దుబాటు చేసుకుని ఎన్నికల్లో పోటీ చేస్తాయా! లేక జనసేన, బిజెపి పార్టీలు తాము ఆశించిన విధంగా ప్రధాన భాగస్వామ్య పార్టీ తెలుగుదేశంను ఒప్పించి డివిజన్, వార్డులను దక్కించుకుని వాటిలో తమ అభ్యర్థులను పోటీ చేయిస్తాయా! అనే విషయంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.న్నరు.

## కాపర్ తీగల

# దొంగలు... నలుగురు అరెస్టు

- 280కిలోల రాగి తీగలు...

రెండు టువీలర్లు స్వాధీనం



దొంగల అరెస్ట్ చూపుతున్న పోలీసు అధికారులు

కుప్పం, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త: గుడుపల్లె మండలం పొగురుపల్లి పారిశ్రామిక వాడలోని ఏబీస్ కంపెనీలో జరిగిన కాపర్ తీగల చోరీ కేసుకు సంబంధించి నలుగురు మంది నిందితులను అరెస్ట్ చేసినట్లు కుప్పం ఎఎస్పీ బి.హేమంత్ తెలిపారు. ఆదివారం స్థానిక ఎస్‌డిపిఒ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఎఎస్పీ వివరాలు వెల్లడించారు. ఈ ఏడాది జూలై నెల 18న ఏబీస్ పరిశ్రమలో కాపర్ తీగలు చోరీకి గురైనట్లు ఫిర్యాదు అందిందన్నారు. జిల్లా ఎస్పీ తుషార్ డూడీ ఆదేశాల మేరకు రూరల్ సిఐ మల్లేష్ యాదవ్ అధ్వర్యంలో ప్రత్యేక బృందం ఏర్పాటు కేసు దర్యాప్తు చేపట్టిందన్నారు. ఈ చోరీ కేసులో గుడుపల్లె మండలంకు చెందిన మధు (24), సంతోష్ (21), మురుగన్ (30), విజయ్ (30)లు పట్టుబడ్డారన్నారు. మరో ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నారన్నారు. వీరంతో మూడు టువీలర్లలో కాపర్ తీగల చోరీకి వెళ్లినట్లు సిసి టివి పుటేజ్‌ల్లో గుర్తించడంతో పాటు టవర్ డంప్ అనాలసిస్, సిడిఆర్ అనాలసిస్, నాట్‌గ్రిడ్ సాయంతో నిందితులను గుర్తించినట్లు తెలిపారు. కాపర్ తీగలను వీరు కుప్పం, తమిళనాడులోని పాత సామాన్ల దుకాణాల్లో విక్రయించినట్లు విచారణలో తేలిందన్నారు. మధుపై ఇప్పటికే కర్ణాటకలోని బట్లహళ్లి పోలీస్‌స్టేషన్‌లో సైతం చోరీ కేసు ఉందన్నారు. వీరు వరుసగా చోరీలకు పాల్పడి కాపర్ తీగలు దొంగిలించేవారన్నారు. భవనాలు నిర్మించేచోట సిసికెమెరాలు లేనిచోట చోరీలకు పాల్పడుతున్నట్లు గుర్తించామన్నారు. వీరినుంచి 280కిలోల రాగి తీగలు, రెండు టువీలర్లు సా ్వధీనం చేసుకున్నట్లు తెలిపారు. రాగి తీగలు కొన్న గుజరీ దుకాణదారులకు సైతం నోటీసులు ఇస్తామని వెల్లడించారు. ఈసందర్భంగా కేసును ఛేదించిన రూరల్ సిఐ మల్లేష్ యాదవ్, ఎస్సైలు శ్రీనివాసులు, లోకేష్, సిబ్బందికి ఎఎస్పీ క్యాష్ రివార్డులు అందజేశారు.

# ఇస్రో మరో ప్రతిష్టాత్మక ప్రయోగానికి సిద్ధం!

- అక్టోబర్‌లో జిఎస్ఎల్వి ఎఫ్ 18 ప్రయోగం
- కక్ష్యలోకి ఎన్.వి.ఎస్-03 ఉపగ్రహం
- నావిగేషన్ రంగానికి మరింత బలం

సూళ్లూరుపేట, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త: అక్టోబర్ 15 నుంచి 20వ తేదీ లోగా జిఎస్ఎల్వి ఎఫ్ 18 రాకెట్ ద్వారా ఎన్ విఎస్ 03ఉపగ్రహాన్ని కక్ష్యలోకి పంపేందుకు సన్నాహాలు చేస్తుంది.దీంతో స్వదేశీ నావిగేషన్ రంగం మరింత బలోపేతం చేసేందుకు ఇస్రో రూపొందించిన ఉపగ్రహం భారతదేశపు రెండో తరం నావిగేషన్ ఉపగ్రహాల శ్రేణుల మూడవ ఉపగ్రహం. జిఎస్ఎల్వి ఎఫ్ 17 ప్రయోగం అందించిన భారీ విజయంతో ఇస్రో మరో ప్రతిష్టకరమైన ప్రయోగానికి సిద్ధమవుతుంది. భారతదేశ ప్రాంతీయ నావిగేషన్ వ్యవస్థలోకి 11 ఉపగ్రహం. ఇందుకు సంబంధించి సెప్టెంబర్ 14వ తేదీ నుంచి సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ శ్రీహరికోటలో లాంచ్ క్యాంపెయిన్ ప్రారంభమైంది.

**- జిఎస్ఎల్‌విఎఫ్ 18 రాకెట్ నిర్మాణం:**

ఈ ప్రయోగంలో ఇస్రోశాస్త్రవేత్తలు జిఎస్ఎల్వి మార్క్ టు అనే రాకెట్‌ను ఎంచుకున్నారు. జియో సింక్రోనెస్ శాటిలైట్ లాంచ్ వెహికల్ మార్క్ టు రాకెట్ భూస్థిర బదిలీ కక్షలోకి ఉపగ్రహాన్ని సమర్థవంతంగా ప్రయోగించేందుకు ఈ రాకెట్ ఉపయోగపడుతుంది. ఈ రాకెట్ మొదటి దశలో ఘన ఇంధనం ఉపయోగిస్తారు. దీనికి అదనంగా నాలుగు ద్రవ ఇంధన స్ట్రాపాన్ బూస్టర్లు అమర్చబడి ఉంటాయి. రెండవ దశలో ద్రవ ఇంధనంతోనడిచే వికాస్ ఇంజన్ ను ఉపయోగిస్తారు. మూడవ దశలో అత్యంత కీలకమైన భారతదేశం స్వదేశీ సాంకేతికతతో అభివృద్ధి చేసిన క్రయోజనిక్ అప్పర్ స్టేజ్, ఇది అత్యంత చల్లబరిచిన ద్రవ హైడ్రోజన్ ద్రవ ఆక్సిజన్‌ను ఇంధనంగా వాడుకుంటూ ఉపగ్రహాన్ని నిర్దేశించిన కక్ష్యలోకి ప్రవేశపెడుతుంది. రాకెట్ ఎత్తు 51.73 మీటర్లు 420 టన్నుల బరువు కలిగి ఉంటుంది.

**- ఎన్‌విఎస్ 03లో అత్యాధునిక పే లోడ్లు**

ఈ ఉపగ్రహంలో పాతతరం ఉపగ్రహాల లాగా కాకుండా ఎల్ 5, ఎస్ బ్యాండ్లతో పరిమితం చేయకుండా కొత్తగా ఎల్ వన్ బ్యాండ్‌ను శాస్త్రవేత్తలు అమర్చారు. అలాగే అహ్మదాబాద్ స్పేస్ అప్లికేషన్ సెంటర్లో స్వదేశీ సాంకేతికతతో అభివృద్ధి చేసిన అత్యంత ఖచ్చితమైన రూబీడియం, అకు గడియారాన్ని అమర్చారు. రేసింగ్ పే లోడ్‌లో భాగంగా సిడిఎంఏ మోడల్‌లో పనిచేసే ట్రాన్ ఫాండర్‌ను ఈ ఉపగ్రహంలో ఉంటుంది. ఇది ఉపగ్రహం భూమి నుంచి ఎంత దూరంలో ఉంటుందో రెండువైపులా అత్యంత ఖచ్చితంగా కొలవడానికి ఉపయోగపడుతుంది.



ప్రయోగానికి సిద్ధమౌతున్న జిఎస్ఎల్వి ఎఫ్ 18 రాకెట్

**- నావిగేషన్ రంగం మరింత బలోపేతం**

ఈ ప్రయోగం విజయవంతం అయితే భారతదేశపు సొంత ప్రాంతీయ నావిగేషన్ వ్యవస్థ మరింత బలోపేతం అవుతుంది. దీంతో నావిగేషన్, నెట్వర్క్ సామర్థ్యం, కవరేజ్ మరింత మెరుగుపడుతుంది. 1500 కిలోమీటర్ల పరిధిలోని ఖచ్చితమైన నావిగేషన్, సమయ గణన సేవలు అందుబాటులోకి వస్తాయి. రక్షణ రంగానికి సరిహద్దుల పర్యవేక్షణలో దిశ నిర్దేశం చేయడంలో ముందుంటుంది. ఊహాత్మక కార్యక్రమాల కోసం సురక్షితమైన నమ్మకమైన నావిగేషన్‌ను ఈ ఉపగ్రహం అందిస్తుంది. విమానయాన నౌకయాన రంగాలలో మార్గాల నావిగేషన్‌కు ఉపయోగపడుతుంది. మొబైల్ ఫోన్లో లొకేషన్ మ్యాపులు ,యాప్లు వేగంగా కచ్చితంగా పనిచేసేందుకు దోహదపడుతుంది. విపత్తుల సమయంలో సహాయక చర్యల కోసం వెహికల్ ట్రాకింగ్ వ్యవస్థల కోసం ఎంతో ఉపయోగకరమైన సమాచారాన్ని అందించడంలో కీలక భూమిక పోషిస్తుంది. జిఎస్‌ఎల్‌విఎఫ్ 18 ద్వారా ప్రయోగించే ఎన్‌విఎస్ జీరో త్రీ నావిగేషన్ శాటిలైట్ విజయవంతమైతే భారతదేశానికి సరికొత్త అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన నావిగేషన్ వ్యవస్థ అందుబాటులోకి వచ్చే అవకాశాలు ఉన్నాయి.

# తిరుపతి మేయర్ రేసులో ఎందరో!?

**ప్రభాతవార్త-తిరుపతి:**

త్వరలో జరగనున్న తిరుపతి నగరపాలక సంస్థ ఎన్నికల్లో మేయర్ అభ్యర్థిత్వంపై ప్రధాన రాజకీయ పార్టీల తరపున పోటీకి ఎందరో పోటీపడుతున్నారు. వారిలో కొందరే చివరకు పోటీలో ఉంటారనేది చర్చ మొదలైంది. ఇప్పటికే కూటమి పార్టీల తరపున స్పష్టంగా మేయర్ అభ్యర్థి ఎంపికపై సర్వేలు, తిరుపతి వాసుల నుండి సమాచారం రాబట్టినట్లు తెలుస్తోంది. దీంతో ఇప్పటికే తిరుపతిలో మేయర్ అభ్యర్థిత్వాన్ని రెడ్డి వర్గానికిగానీ యాదవ వర్గానికి కేటాయించాలని టిడిపి అధిష్టానం ఒక నిర్ణయానికి వచ్చినట్లు సంకేతాలు ఉన్నాయి. కూటమి తరఫున ముగ్గురు, వైసిపి నుండి ఇద్దరు పేర్లు ప్రధానంగా పరిశీలనలో ఉన్నట్టు రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. మేయర్ పదవికి రిజర్వేషన్ తుది నిర్ణయం వెలువడాల్సి ఉండటంతో అభ్యర్థుల ఎంపికపై ఇంకా స్పష్టత రావాల్సి ఉంది. ఇది జనరల్ పురుషులకు కేటాయిస్తారని తెలిసింది. అధికారంలో ఉన్న కూటమి తరఫున మేయర్ టికెట్‌ను ఆశిస్తున్న వాళ్ళు చాంతాండంత జాబితా ఉన్నప్పటికీ, ప్రస్తుతం ప్రధానంగా టిడిపికి చెందిన ముగ్గురు పేర్లే చర్చలో ఉన్నట్టు తెలుస్తోంది. ఎమ్మెల్యేగా బలిజ సామాజిక వర్గానికి చెందిన జనసేన పార్టీ వ్యక్తి శ్రీనివాసులు ఉన్నందున మేయర్ సీటు టిడిపికి కేటాయిస్తారని సమాచారం. తుది నిర్ణయం వరకు మరిన్ని పేర్లు తెరపైకి వచ్చే అవకాశం ఉందని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. ఈసారి మేయర్‌ను నేరుగా ప్రజలే ఎన్నుకునే విధానం అమల్లోకి రానుండటంతో అభ్యర్థి ఎంపికకు ప్రాధాన్యం పెరిగింది. ఇప్పటికే తిరుపతిలో ఉన్న ఎన్నికల పరిశీలకుడు నూకసాని బాలాజీ కి పలువురు ఆశావహు దరఖాస్తులు సమర్పించారు. బలిజ సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యే ఉన్న నేపథ్యంలో మేయర్ పదవికి రెడ్డి సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థిని ఎంపిక చేస్తే రాజకీయంగా సమతుల్యత ఏర్పడుతుందని టిడిపిలోని మరో వర్గం భావిస్తున్నట్టు ప్రచారం జరుగుతోంది. అయితే మేయర్ అభ్యర్థి ఎంపికపై తుది నిర్ణయం టిడిపి అధిష్ఠానానిదేనని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. కూటమి అభ్యర్థికి దీటుగా అభ్యర్థిని నిలబెట్టేందుకు వైసిపి జిల్లా అధ్యక్షుడు భూమన కరుణాకర్ రెడ్డి కూడా కసరత్తు చేస్తున్నట్టు సమాచారం. కూటమి నుండి యాదవ సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థి బరిలోకి వస్తే వైసిపి కూడా యాదవ వర్గానికి కేటాయిస్తారని ప్రచారం జరుగుతోంది. మేయర్ ఎన్నిక ప్రత్యక్ష పద్ధతిలో జరగనుండటంతో అభ్యర్థి ఎంపికలో సామాజిక సమీకరణాలతో పాటు వ్యక్తిగత ప్రజాదరణ, యువతలో పరిచయం, స్థానికంగా పార్టీ బలం, సేవా కార్యక్రమాలు వంటి అంశాలు కూడా కీలకం కానున్నాయి. ప్రస్తుతం ఐదుగురు పేర్లు ప్రధానంగా చర్చలో ఉన్నప్పటికీ, కూటమి, వైసిపి రెండింటిలోనూ మరికొందరు ఆశావహులు ఉన్నట్టు తెలుస్తోంది. రిజర్వేషన్ తుది నిర్ణయం, పార్టీ అంతర్గత సమీకరణాలు, అధిష్ఠానం అభిప్రాయం ఆధారంగానే చివరకు అభ్యర్థుల ఎంపిక జరిగే అవకాశం ఉంది. తిరుపతి మేయర్ పీఠం ఎవరికి దక్కుతుందన్న దానికంటే.. ఆయా పార్టీల్లో సామాజిక సమీకరణాలు, యువతకు ఇచ్చే ప్రాధాన్యం, స్థానిక రాజకీయ బలాబలాలు ఎలా మారతాయన్నదే ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

# తిరుమల మొదటి ఘాట్‌లో తగ్గని ప్రమాదాలు!

## -అవగాహనలేని డ్రైవింగ్‌తో పోతున్న ప్రాణాలు




తిరుమల, సెప్టెంబర్ 27ప్రభాతవార్తప్రతినిధి:
శ్రీవారి దర్శనం చేసుకుని తిరుగుప్రయాణమవుతున్న భక్తులు ప్రయాణించే సొంత వాహనాలపై ఘాట్‌రోడ్డులో పట్టుకోల్పోతుండటంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. తిరుపతికి దిగే మొదటిఘాట్‌రోడ్డులో ఏ మాత్రం అజాగ్రత్తగా వ్యవహరించినా... స్టీరింగ్‌పై పట్టు తప్పినా క్షణాల్లో కళ్ళముందే ప్రమాదం ముంచుకొస్తోంది. యాత్రికుల వాహనాలు అదుపుతప్పి పిట్టగోడను ఢీ కొని పక్కనే ఉన్న కాల్వల్లోకి ఒరిగిపోవడం లేకుంటే 15,20అడుగుల లోతులో ఉన్న చిన్నపాటి లోయల్లోకి బోల్తాపడి ప్రాణాలు కోల్పోతున్నారు. శనివారం రాత్రి తిరుమల నుండి తిరుపతికి ద్విచక్రవాహనంలో దిగుతున్న ర్యాపిడో డ్రైవర్ తిరుపతి కి చెందిన వెంకటేశ్ (28-30)ద్విచక్రవాహనంపై హైదరాబాద్‌కు చెందిన భక్తుడు సునీల్‌తో కలసి దిగుతుండగా 26వ మలుపువద్ద రైలింగ్‌ను ఢీకొనడంతో వెంకటేశ్ ప్రాణాలు కోల్పోయిన విషయం విదితమే. ఇలా తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. గతంలో తిరుమల నుండి తిరుపతికి వెళుతున్న కర్నాటక బన్నేరిగట్టకు చెందిన భక్తబృందం ప్రయాణిస్తున్న కారును డ్రైవర్ అయిన యజమాని డాక్టర్ సతీశ్‌కుమార్ (70)నడిపిన సమయంలో 22వ మలుపు వద్ద వేగాన్ని నియంత్రించలేక అదుపుతప్పి రైలింగ్‌ను ఢీ కొన్నాడు. వెంటనే 20అడుగుల లోయలో కారు బోల్తా పడింది. ఈ ప్రమాదంలో కారులో ఉన్న మరో ముగ్గురు కుటుంబసభ్యులు తీవ్రంగా గాయపడ్డారు. కారు నడిపిన సతీశ్‌కుమార్ ఆస్పత్రిలో మృతి చెందాడు. దీంతో యాత్రికుల కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. ఇలాంటి సంఘటనలు వారంలో మూడునాలుగు ప్రమాదాలు జరిగిపోతుండటం విచారకరం. అయినా మొదటిఘాట్‌లో వాహనాల వేగనియంత్రణపై తిరుమల ట్రాఫిక్ పోలీసులు మాత్రం ఇష్టమొచ్చినపుడు తనిఖీలు చేయడం, లేకుంటే విస్మరించడం చేస్తున్నారు. ఏదేని ప్రమాదాలు జరిగినపుడు వరుసగా వారంరోజులు వాహనాల తనిఖీ పేరుతో కేసులు రాయడం, చలానాలతో జరిమానాలు విధించడంతోనే చేతులు దులుపేసుకుంటున్నారు. . ప్రతిరోజూ ఏడువేల వరకు వాహనాలు తిరుమలకు చేరుతుండగా అందులో సుదూర ప్రాంతాల నుండి ప్రయాణించి వస్తున్న యాత్రికుల వాహనాలు రెండువేల వరకు ఉంటున్నాయనేది టిటిడి సమాచారం. ఘాట్‌పై పెద్దగా అవగాహన లేకపోవడం, మలుపుల వద్ద సుడులు తిరిగేలా వాహనాలను నడపడం వంటివి అనుభవం ఉండదు. ఈ సమయంలో అదుపుతప్పితే రైలింగ్‌ను ఢీకొని బోల్తా పడటం జరిగిపోతోంది.

# తిరుపతి డివిజన్

## ఫిర్యాదుల పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోండి : కమిషనర్



తిరుపతి కార్పొరేషన్, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త :
నేడు నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించే డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను ప్రజలు సద్విని యోగం చేసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ జయకృష్ణ, ఐఏఎస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి నగరపాలక సంస్థ కార్యాల యంలో సెప్టెంబర్ 28 వ తేది సోమవారం ఉదయం 10 గంటల నుండి 2 గంటల వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం, 10.30 నుండి 11.30 గంటల వరకు డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఫోన్ ద్వారా పిర్యాదులు చేసేవారు 0877 2227208కి కాల్ చేసి మాట్లాడవచ్చని తెలియజేశారు. అర్జీదారులు వినతిపత్రంతో పాటు ఆధార్ కార్డు జతపరిచి, పనిచేయు ఫోన్ నంబర్లను పొందుపరచాలని కమిషనర్ తెలిపారు.

## శ్రీ శ్రీ శ్రీ శ్రీ వెంకటగిరి పోలేరమ్మ జాతరకు...

### తుడా ఛైర్మన్ దివాకర్ రెడ్డికి ఆహ్వానం

తిరుపతి కార్పొరేషన్, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త :



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వెంకటగిరి పట్టణంలో ఈ ఆదివారం నుంచి మూడు రోజుల పాటు శ్రీ శ్రీ శ్రీ వెంకటగిరి పోలేరమ్మ జాతర మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించ ున్నారు. ఈ సందర్భంగా తుడా ఛైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ డాలర్స్ దివాకర్ రెడ్డిని ఆలయ పాలకమండలి సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి ఆహ్వానించారు. తిరుపతిలోని తుడా కార్యాలయంలో ఆలయ కార్యనిర్వహణాధికారి, ఆలయ పాలకమండలి ఛైర్మన్, ఆలయ వేద పండితులు ఛైర్మన్ గారిని కలిశారు. ఆలయ వేద పండితులు వేద మంత్రోచ్ఛారణల నడుమ దివాకర్‌రెడ్డికి వేదాశీర్వచనం అందజేశారు. అనంతరం అమ్మవారి ప్రతిమ, శేషవస్త్రం, తీర్థప్రసాదాలు అందజేసి, జాతర ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ ఉత్సవాలకు విచ్చేసే భక్తులకు అన్ని సౌకర్యాలు సమకూరుస్తూ, జాతరను వైభవంగా నిర్వహించాలని ఆలయ కమిటీకి సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, ధర్మకర్తల మండలి సభ్యులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ తిరుపతి... మన బాధ్యత!

### -తిరుపతిలో చెత్తకుప్పలు శుభ్రం చేసిన జెబి



తిరుపతి,సెప్టెంబర్ 27ప్రభాతవార్త:
యాత్రాస్థలమైన తిరుపతి స్వచ్ఛ తిరుపతి మన బాధ్యత అని, ప్రపంచ నలుమూలల నుండి వచ్చే భక్తులకు తిరుపతి వీధులు పరిశుభ్రంగా స్వాగతం పలికేలా చేస్తే తిరుపతికి మంచి పేరు వస్తుందని తిరుపతి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి జెబీ శ్రీనివాస్ తెలిపారు. నగరంలోని 13, 15 వార్డుల్లో ఆదివారం ఉదయం స్వచ్ఛ తిరుపతి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఎస్వీబిసి ఛైర్మన్ శ్రీధర్ వర్మ,తాతయ్యగుంట ఆలయ ఛైర్మన్ మహేష్ యాదవ్, కో క్లస్టర్ శ్రీహరి నాయుడు, టిడిపి నాయకులు,జెబి యూత్ ఆధ్వర్యంలో వీధుల్లో చెత్తను తొలగించి, కాలువలను శుభ్రం చేశారు. స్థానికులతో ముచ్చటించి చెత్తను రోడ్డుపై వేయకుండా చూసుకోవాలని, తడి చెత్త, పొడి చెత్తను వేరువేరుగా నగరపాలక సిబ్బందికి అందించాలని అవగాహన కల్పించారు. ఇది మన తిరుపతి, మన పరిసరాలను మనమే శుభ్రం గా ఉంచుకోవాలన్నారు. కార్యక్రమంలో నాయకులు రఘురాం, ఆలపాక దేవరాజు, పాటకం వెంకటేష్, జస్వంత్, భారతి, రవి, సుబ్బయ్య, వాల్ ముని, యశోద, వల్లెమ్మ, లక్ష్మీ ్మ, చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో యువకుడు మృతి

రామచంద్రాపురం, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:



విద్యుత్ షాక్‌తో యువకుడు మృతి చెందిన సంఘటన ఆదివారం వెంకట్రామా పురంలో చోటుచేసుకున్నది. స్థానికుల వివరాల మేరకు.. జార్ఖండ్ రాష్ట్రం, పంబన్ కొనింగర్‌కు చెందిన వికాస్ డియోగం (22) నూతన విద్యుత్ తీగలు అమర్చుతుండగా ప్రమాదవశాత్తూ విద్యుత్ షాక్ గురై మృతి చెందాడు. స్థానికులు హుటాహుటిన తిరుపతి రుయాకు తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతి చెందాడు. ఆర్‌సి పురం ఎస్ఐ భక్తవత్సలం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఎస్వీ మెడికల్ కళాశాలకు తరలించారు.

## పుత్తూరు మండల ప్రత్యేకాధికారిగా లక్ష్మీదేవి



పుత్తూరురూరల్, సెప్టెంబరు 27 ప్రభాతవార్త: పుత్తూరు మండలం ప్రత్యేకాధికారిగా వ్యవసాయశాఖ ఏడీఏ లక్ష్మీదేవి బాధ్యతలు స్వీకరించారు. మండల పరిషత్ పాలకవర్గం గడువు పూర్తవడంతో తిరుపతి జిల్లా కలెక్టర్ ప్రత్యేక అధికారులను నియమిస్తూ శుక్రవారం రాత్రి ఉత్తర్వులు విడుదల చేశారు. ఈ మేరకు ఆమె బాధ్యతలు స్వీకరించారు.

## స్థానిక ఎన్నికలపై...

### ఏడు మండలాల నాయకులతో ఎమ్మెల్యే భేటి

నాగలాపురం, సెప్టెంబరు 27 ప్రభాతవార్త:



స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ఏడు మండలాల నాయకులతో కీలక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రానున్న స్థానిక ఎన్నికల్లో పార్టీ నాయకులను, కార్యకర్తలను కలుపుకుని పార్టీ బలోపేతాని అందరూ కలసి కట్టుగా పనిచేసిరానున్న స్థానిక ఎన్నికల్లో ఏడు మండలాల్లో అన్ని పదవులను కైవసం చేసుకోవాలని ఆయన కోరారు. సమావేశంలో మాజీ ఏఎంసీ ఛైర్మన్ ఇళంగోవన్‌రెడ్డి, మాజీ ఎంపీపీ మురళి, నాగలాపురం భాస్కర్‌శెట్టి, రవిరెడ్డి, లోకయ్య రెడ్డి, నాగరాజు, గోపిరెడ్డి, అవసరం సురేష్‌రెడ్డి, షణ్ముగం ఆచారి, ఏడు మండలాల టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## కైలాసనాధుని సేవలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి

నారాయణవనం,సెప్టెంబర్ 27ప్రభాతవార్త:



మండలంలోని అరణ్యకండ్రిగ పంచాయతీ కైలాసనాథ కోనలో ప్రసిద్ధి చెందిన కామాకాంభిగా సమేత కైలాసనాథున్ని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ యువత కార్యదర్శి పెమ్మసాని సుమన్‌నాయుడు ఆదివారం దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ నర్రవుల ఉమాకందస్వామి నాయుడు, మాజీ కైలాసకోన ఛైర్మన్ బత్తుల భాస్కర్‌యాదవ్‌లు ఆయనికి ఘన స్వాగతం పలికి స్వామి, అమ్మవారి దర్శనం కల్పించారు. అనంతరం ఆయన పేరుతో అర్చన, హారతులు పట్టారు. స్వామి వారి మహా ప్రసాదాన్ని అందించారు. అనంతరం ఆయన జన్మదినం సందర్భంగా కేక్‌కట్ చేసి స్వీట్లు పంచి పెట్టారు. సుమన్‌నాయుడున్ని దుశ్శాలువ, పూలమాలతో ఘనంగా సత్కరించారు.

## సిఎం,డిసిఎం సారధ్యంలో తిరుపతి సమగ్రాభివృద్ధి

తిరుపతి కార్పొరేషన్, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త :
రూ. 190.89 కోట్ల అంచనా వ్యయంతో 18.5 కిమీల 8 మాస్టర్ ప్లాన్ రోడ్ల నిర్మాణం జరుగుతుందని



తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్‌రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్‌లతోనే తిరుపతి, చంద్రగిరి, శ్రీకాళహస్తి, నగరి నియోజకవర్గాలను అనుసంధానిస్తూ సరికొత్త రవాణా నెట్‌వర్క్ ఆరు నెలల్లో పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యం. ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్ విభాగాల అధికారులతో కలిసి ప్రతిపాదిత మార్గాల్లో సుడిగాలి పర్యటన. క్షేత్రస్థాయిలో పరిశీలన కూటమి సర్కార్ చొరవతో తిరుపతి పరిసర ప్రాంతాల రూపురేఖలు మారేలా తుడా సరికొత్త ప్రణాళిక నాణ్యతలో రాజీపడొద్దు, పనులను నేనే స్వయంగా పర్యవేక్షిస్తాను అని అన్నారు.

## దేశానికి దిశనిర్ధేశం కోసమే...ప్రధాని మోదీ మన్‌కీబాత్

### -గుండాల గోపీనాథ్ రెడ్డి

తిరుపతి,సెప్టెంబర్ 27ప్రభాతవార్త:



ప్రధాని నరేంద్రమోదీ మన్ కీ బాత్ కార్యక్రమం కేవలం రేడియో ప్రసంగం కాదని అది దేశ ప్రజల భావోద్వేగాలకు ప్రతిరూపమైన ప్రజా గొంతుక అని బిజెపి సీనియర్‌నేత గుండాల గోపీనాథరెడ్డి అభివర్ణించారు. ప్రతినెలా చివరి ఆదివారం ప్రధాని మోదీ మన్ కీ బాత్ స్ఫూర్తిదాయకంగా నిలుస్తోందన్నారు. ప్రజలందరూ ఈ కార్యక్రమాన్ని వీక్షి ంచాలని గుండాల గోపీనాథ్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమం ప్రపంచదేశాలకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నదని అన్నారు. ఆదివారం జరిగిన మన్‌కీ బాత్ కార్యక్రమాన్ని గుండాల గోపీనాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో బిజెపి నాయకులు వీక్షి ంచారు. ప్రధానమంత్రి కొత్త విషయాలను తెలియజేస్తున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గుండాల గోపీనాథ్‌రెడ్డి, తొండమనాటి సుబ్రహ్మణ్యంరెడ్డి, లోక ప్రభాకర్ నాయుడు, విగ్రహాల కళ్యాణి, చంగ్రాయ్ ఆచారి, విజయ్ భాస్కర్‌రెడ్డి, వెంకటాద్రి, మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పంట పొలాలపై ఏనుగుల దాడి.. రైతులకు తీవ్ర నష్టం

పులిచెర్ల: సెప్టెంబర్ 27 ప్రభాతవార్త :
పులిచెర్ల: పులిచెర్ల మండలం కమ్మపల్లి పంచాయతీ గంటావారిపల్లిలో రాత్రి ఏనుగుల గుంపు పంట పొలాలపై దాడి చేసి రైతులకు తీవ్ర నష్టం కలిగించింది. రైతు జి. శ్రీనివాసులు సాగు చేసిన వరి పంటను ఏనుగులు తొక్కి ధ్వంసం చేశాయి. అలాగే కొబ్బరి, అరటి, మామిడి చెట్లను విరిచివేసి నష్టపరిచాయి.ఏనుగుల సంచారంతో రైతులు, గ్రామస్థులు భయాందోళనకు గురవుతున్నారు. అటవీశాఖ అధికారులు వెంటనే స్పందించి ఏనుగుల నుంచి పంటలు, ప్రజలకు రక్షణ కల్పించాలని రైతులు కోరుతున్నారు. నష్టపోయిన పంటలకు ప్రభుత్వం పరిహారం అందించి తమను ఆదుకోవాలని రైతు జి. శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు.

## నేడు డయల్ యువర్ ఎస్పీడిసిఎల్ సిఎండి

తిరుపతి,సెప్టెంబర్ 27ప్రభాతవార్త:
విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం నేటి ఉదయం 10 గంటల నుండి 12.30 గంటలవరకు డయల్ యువర్ సిఎండి కార్యక్రమాన్ని ఎస్పీడీసీఎల్ నిర్వహించనుంది. వినియోగదారులు 8977716661 నంబర్‌కు కాల్ చేసి తమ విద్యుత్ సమస్యలను సిఎండి దృష్టికి తీసుకురావచ్చు. ఈ కార్యక్రమం ద్వారా తమ విద్యుత్ సమస్యలను సిఎండి దృష్టికి తీసుకురాదలచిన వినియోగదారులు తమ వద్ద విద్యుత్ సర్వీసు నంబరు అందుబాటులో ఉండేలా చూసుకోవాలి.

## ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

రామచంద్రాపురం, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:



కుప్పం బాదూరు పిఆర్ఆర్ జడ్పీహెచ్ఎస్‌లో శ్రీవెంకటేశ్వర అరవింద్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో లెక్కల సుబ్బరాయులు నాయుడు జ్ఞాపకార్థం ఆదివారం నిర్వహించిన ఉచిత కంటి వైద్యశిబిరానికి విశేష స్పందన లభించింది. పరిసర గ్రామాల నుండి విచ్చేసిన 150 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. 30 మందిని శస్త్ర చికిత్సలకు ఎంపిక చేశారు. ఎంపికైన వారికి సోమవారం అరవింద్ ఐ ఆసుపత్రిలో ఉచితంగా శస్త్ర చికిత్సలు నిర్వహిస్తామని డాక్టర్ నిహారిక తెలిపారు.డాక్టర్ లత, క్యాంప్ మేనేజర్ వాసుదేవరెడ్డి, క్యాంప్ ఆర్గనైజర్ దేవేందర్, క్యాంప్ కార్యనిర్వహకులు లెక్కల మోహన్, లెక్కల గోపి, లెక్కల దినేష్, తదితరులు పాల్గొన్నారు.

# కళత్తూరులో వాలీబాల్ టోర్నీని ప్రారంభం



కేవీబీపురం, సెప్టెంబరు 27 ప్రభాతవార్త:
అంబేద్కర్ సేవలు మరువలేనివని తిరుపతి టీడీపీ పార్లమెంట్ అధ్యక్షురాలు పనబాక లక్ష్మి, సత్యవేడు నియోజకవర్గ సమన్వయ కర్త శంకర్‌రెడ్డి, యాదవ కార్పొరేషన్ ఛైర్మన్ నరసింహయాదవ్, కార్పొరేషన్ డైరెక్టర్ కుమారమ్మలు పేర్కొన్నారు. కేవీబీపురంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని వారు ఆవిష్కరించారు. ఈ సదర్భంగా వారు మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమన్నారు. కుల మతాలకు అతీతంగా అందరూ ఆయనను స్మరించుకోవాలన్నారు. అనంతరం మండల కేంద్రం నుంచి ర్యాలీగా కళత్తూరుకు వెళ్లారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు మునస్వామి యాదవ్,నాయకులు సురేష్‌చౌదరి, లోకేష్ చౌదరి, దొరబాబునాయుడు, ప్రకాష్ యాదవ్, వాసు నాయుడు, హరియాదవ్, రాజారెడ్డి, మాజీ జడ్పీటీసీ వాణి, జనసేన నాయకులు థామస్,సాధు, రవి, బీజేపీ నాయకులు బాబుయాదవ్, చెంగయ్య పాల్గొన్నారు.

**క్రీడలు ఆరోగ్యానికి ఎంతో మంచిది:**

మండలంలోని కళత్తూరు గ్రామంలో ఏర్పాటు చేసిన వాలీబాల్ కోర్టును టీడీపీ తిరుపతి పనబాక లక్ష్మి, శంకర్‌రెడ్డి,నరసింహ యాదవ్,మునస్వామి యాదవ్ చేతుల మీదుగా ప్రారంభించారు. తెలుగుదేశం పార్టీ నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలను పాటిస్తామని తెలుగుదేశం పార్టీ విధి విధానాలకు పెట్టుబడి ఉంటామని, పార్టీ ఆదేశాల మేరకు ప్రజల్లో మమేకమై ప్రతినిత్యం వారి కష్ట నష్టాలను తెలుసుకుని వారి అభివృద్ధికి కృషి చేస్తామని వారు తెలిపారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మొగిలి మునస్వామి యాదవ్, రాష్ట్ర సింగిల్‌విండో ఛైర్మన్ ప్రకాష్ నాయుడు, ఎర్రం దొరబాబునాయుడు, లోకి నాయుడు, వాసు నాయుడు, అక్కపల్లి గోవర్ధన్ యాదవ్, సురేష్ చౌదరి, బీజేపీ అధ్యక్షులు నాలి బాబుయాదవ్, జనసేన అధ్యక్షుడు వి.థామస్, దూడల మాధవరెడ్డి, కాలంగి రిజర్వాయర్ ఆయకట్టు ప్రెసిడెంట్ రాజారెడ్డి, కేవీబీపురం ఎస్సీసెల్ కృష్ణయ్య, కరపారెడ్డి చెంచయ్య, మాజీ ఎంపీపీ మునికృష్ణయ్య, కరపారెడ్డి బాలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

28CTR 5:28CTR 5.qxd 9/27/2026 11:50 PM Page 1



# చేపల టెండరు కోసం ముదరుతున్న వివాదం!

## -తమకంటే, తమకు అంటున్న టిడిపి, వైకాపా



నారాయణవనం, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త :

మండలంలోనే అతి పెద్ద ఇరిగేషన్ ప్రాజెక్టు అయిన తిరువట్యం ప్రాజెక్ట్‌లో చేపలను వదలడం కోసం టెండరు దక్కించుకోవడానికి ఓ పక్క టిడిపి మరో పక్క వైకాపా మద్దతుదారులు గట్టిగా పోటీ పడుతున్నారు. ఈ ప్రాజెక్టులను 2007లో మాజీ దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి నిర్మించారు. ఈ ప్రాజెక్టును నిర్మించిన తర్వాత ప్రతి ఏడాది వర్షం కురిస్తే చెరువు నిండుగా నిండడంతో చుట్టు పక్క రైతులతో పాటు తాగడానికి ప్రజలకు నీటి కొరత పూర్తిగా తీరింది. అయితే ఈ ప్రాజెక్టులో చేపల పెంచడం కోసం గత తొమ్మిదేళ్లగా మత్స్యశాఖ అధికారులు టెండరును వదులుతున్నారు, ఆ మేరకు టెండరును దక్కించుకొనే గుత్తేదారు ప్రాజెక్టులో చేపలను వదిలి అవి పెరిగిన తర్వాత అమ్ముకుంటున్నారు. ప్రారంభంలో తిరువట్యం మాజీ సర్పంచ్ కె తిరువేంగడం దక్కించుకున్నారు. ప్రస్తుత గత మూడేళ్లుగా అదే గ్రామానికి చెందిన బాలాజీ ఏడాది 5లక్షల రూపాయాలను మత్స్య శాఖకు కొంత మొత్తాన్ని లీజు కింద చెల్లించి మిగిలిన నగదును పంచాయతీకి చెల్లిస్తున్నారు. 2023-24 తర్వాత మళ్లీ బాలాజీ అనే గుత్తేదారే టెండరు దక్కించుకొని రెండేళ్ల కాల పరిమితికి మరో 5లక్షలను చెల్లించాడు. ఆ లెక్కన 2026 ఆగస్టు 6వ తేదికి బాలాజీకి లీజు ముగిసింది. అయితే బాలాజీ మాత్రం తాను ప్రాజెక్టులో ఈ ముడేళ్లలో సుమారు 15లక్షల రూపాయాల విలువ చేసే చేపల పిల్లలను వదిలానని, ఈ మూడేళ్లలో సుమారు 5 సార్లు వచ్చిన వరదలతో ప్రాజెక్టు నుంచి చేపలు కొట్టుకుపోయి నష్టాన్ని మిగల్చుడంతో మరో ఏడాదికి తనకు అవకాశం కల్పించాలని గ్రామపెద్దలను బాలాజీ అడుకున్నారు. గ్రామపెద్దలు, ప్రాజెక్టు ఛైర్మన్ మునివేలు అనుమతితో తిరుపతి మత్స్యశాఖకు లీజు మొత్తం 20 వేల రూపాయాలను చెల్లించాడు. అయితే ప్రస్తుతం గ్రామపెద్దలు మాత్రం తాము మద్దతును విరమించు కుంటున్నామని, మాజీ సర్పంచ్ తిరువేండంకే గుత్తను అప్పగించడానికి ముందుకు రావడంతో వివాదం మొదలైంది. దీంతో గత 20 రోజుల క్రితం ఈ పంచాయతీ స్థానిక పోలీసుస్టేషన్‌కి చేరింది. బాలాజీ అనే గుత్తేదారు పోలీసులకు ఫిర్యాదు చేస్తు తనకు 2026-27వ సంవత్సరంకు సంబందించి లీజు కేటాయించారని, అయితే గ్రామస్తులు అడ్డుకుంటున్నారని ఫిర్యాదు చేశారు. అయితే తిరువేంగడం వర్గం మాత్రం ఎట్టి పరిస్థితుల్లోను బాలాజీకి అప్పగిస్తే ఊరుకొనేది లేదని గట్టిగా వున్నారు. అప్పట్లో బాలాజీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ జరిపిన పుత్తూరు రూరల్ సిఐ రవీంద్ర ఎస్ఐకి సమస్యను పరిస్కరించాలన్నారు. అయితే నేటికి ఈ సమస్యను పరిస్కరించకపోవడంతో ఓ పక్క బాలాజీ వర్గం, మరో పక్క వైకాపా మాజీ సర్పంచ్ తిరువేంగడం వర్గం బాహాబాహీకి దిగుతున్నారు. ఈ సమస్యను వెంటనే పరిస్కరించపోతే వివాదం పెద్దదయ్యేలాగున్నది. అటు మత్స్యశాఖ, ఇటు పోలీసులు ఈ సమస్యను ఎలా పరిస్కరిస్తారో వేచి చూడాలిసందే

## నేడు కలెక్టరేట్లో పిజిఆర్ఎస్



-జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్

తిరుపతి కలెక్టరేట్, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త :జిల్లా కలెక్టరేట్ లో సోమవారం జరగనున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కు ప్రజలు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ ఆదివారం తెలిపారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు అలాగే పిజిఆర్ఎస్ పై క్యూఆర్ కోడ్ ద్వారా స్పందన తెలియజేయాలన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్ వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చున్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. కలెక్టరేట్లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలన్నారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోన్ ను చెక్ చేసుకోవాలన్నారు. నోటీసులు, ఎండార్స్మెంట్ ను వాట్సప్ లో పంపిస్తున్నామని, ఎండార్స్మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్ కు పంపిస్తున్నామన్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్ గా దానిని పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావాలన్నారు. జిల్లా ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## పాడి పరిశ్రమతో మహిళలకు స్వయం ఉపాధి




తిరుపతి విద్య, సెప్టెంబర్ 27ప్రభాతవార్త: పాడి పరిశ్రమ, పశువుల వ్యర్థాలతో విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీ ద్వారా స్వయం ఉపాధి పొందేలా ఎస్సీ వర్గాలకు చెందిన మహిళలకు నైపుణ్య శిక్షణ ఇవ్వనున్నారు. శ్రీ వేంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని నిరంతర పశువైద్య విద్య, సమాచార కేంద్రంలో సెప్టెంబరు 28 నుంచి 30వ తేదీ వరకు మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఐసీఏఆర్‌నార్మ్ (హైదరాబాద్) సహకారంతో నిర్వహిస్తున్న ఈ శిక్షణలో పాడి పరిశ్రమ నిర్వహణతో పాటు గోమయం ఆధారిత ఉత్పత్తుల తయారీ, వాటిని ఆదాయ వనరులుగా మలచుకునే అంశాలపై అవగాహన కల్పించనున్నారు. స్వయం సహాయక సంఘాలకు చెందిన మహిళల్లో పారిశ్రామిక నైపుణ్యాలను పెంపొందించడం ఈ శిక్షణ ప్రధాన ఉద్దేశంగా నిర్వాహకులు తెలిపారు. శిక్షణ ప్రారంభ కార్యక్రమం సోమవారం ఉదయం నిరంతర పశువైద్య విద్య, సమాచార కేంద్రంలో జరగనుంది. ఎస్వీవీయూ ఉపకులపతి డా. వి. వైకుంఠరావు ముఖ్య అతిథిగా హాజరుకానుండగా, విస్తరణ సంచాలకులు డా. బి. శోభామణి పాల్గొననున్నారు. మూడు రోజుల పాటు నిపుణుల ద్వారా శిక్షణ, ఆచరణాత్మక అవగాహన కల్పించనున్నారు. పాడి పరిశ్రమను సంప్రదాయ జీవనోపాధి స్థాయి నుంచి ఆదాయాన్ని పెంచే చిన్న తరహా వ్యాపారాలుగా అభివృద్ధి చేసుకునే అవకాశాలపై కూడా శిక్షణార్థులకు అవగాహన కల్పించనున్నారు. కార్యక్రమాన్ని నిరంతర పశువైద్య విద్య, సమాచార కేంద్రం సమన్వయకర్త డా. కె. సుజాత ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు.

## మండల ప్రత్యేకాధికారిగా బాలాజీ నాయక్



నాగలాపురం, సెప్టెంబరు 27 ప్రభాతవార్త:

జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ ఆదేశాల మేరకు నాగలాపురం మండల ప్రత్యేకాధికారిగా మైన్స్ అండ్ జియాలజీ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ బాలాజీ నాయక్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కార్యాలయంలో అధికారులతో, సిబ్బందితో సమావేశమై మండలంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, పరిపాలన అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. బాలాజీనాయక్ మాట్లాడుతూ మండలంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ప్రభుత్వం సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేయడంతో అధికారులు, సిబ్బంది సమన్వయంతో పని చేయాలని సూచించారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం బాలాజీ నాయక్ మాట్లాడుతూ మండల స్థాయిలో ప్రజలకు అందాల్సిన సేవలు, ప్రభుత్వ పథకాలు సక్రమంగా అమలయ్యేలా ప్రత్యేక దృష్టి సారిస్తానని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమల్లో ఎలాంటి జాప్యం లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.

## సేవా కార్యక్రమాల్లో యువత ముందుండాలి

శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:



సేవా కార్యక్రమాల్లో యువత ముందుండాలని మున్సిపల్ కమిషనర్ కెవి క్రిష్ణారెడ్డి తెలిపారు. పట్టణంలోని నగరివీధి నందు వున్న హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో ప్రతి నెలా పేదలకు నిత్యావసర సరుకులను పంపిణీ కార్యక్రమాన్ని సంస్థ అధినేత మునీర్‌బాషా ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన మున్సిపల్ కమిషనర్ కెవి క్రిష్ణారెడ్డి ను ఘనంగా సత్కరించారు. అనంతరం కమిషనర్ కెవి క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ సొంత బంధువలనే చూసుకోవడానికి లెక్కలు చూసే ఈ రోజుల్లో సంస్థ ద్వారా ప్రతి నెల పేదలకు నిత్యావసర సరుకులను పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. ప్రతి ఒక్కరూ దీన్ని ఆదర్శంగా తీసుకోవాలని, వారి వంతు సమాజాభివృద్ధికి సహకరించాలని తెలిపారు. కార్యక్రమాల్లో రాజేశ్వరరావు, గరికపాటి రమేష్, కంతా ఉదయ్‌కుమార్, హరినాయుడు, బాబా ఫరీద్, సుధాల్యాబ్ హబీబ్, డైరెక్టర్ గాంధీ, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# బెదిరింపులకు, వేధింపులకు భయపడం

## -కార్యకర్తల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే బియ్యపు



శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:

వైకాపా కార్యకర్తలను ఎంత తొక్కితే ఎంత వేధిస్తే అంత రెచ్చిపోతాము, రగలిపోతాము తప్ప బెదిరింపులకు, వేధింపులకు లొంగిపోమని మాజీ శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి హెచ్చరించారు. పార్టీ కార్యాలయంలో ఆదివారం స్థానిక పోరు సమీక్షా సమావేశం ఏర్పాటు చేసారు. నియోజకవర్గంలోని ద్వితీయశ్రేణి నాయకులు అభిమానులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్యకర్తల్లో జోష్ నింపుతూ మాజీ శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి ప్రసంగించారు. గత కొన్ని నెలలుగా శ్రీకాళహస్తి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ అరాచకాలు పెచ్చు పెరిగిపోతు న్నాయన్నారు. వైకాపా నాయకులు, కార్యకర్తలను టార్గెట్ చేసుకొని అక్రమ కేసులతో బెదిరింపులకు పాల్పడుతున్నారని ధ్వజమెత్తారు. గత రెండున్నర సంవత్సరాలుగా వైకాపా మద్దతు దారులపై జరుగుతున్న దాష్టికంతో ఎంతో మంది కార్యకర్తలు ఆర్థికంగా చితికి పోయారు. మరెందరో మానసికంగా దెబ్బతిని తమ ఆస్తులను కూడా పోగొట్టుకొని ఈ ప్రాంతాన్ని వదలిపెట్టి వెళ్ళారని ధ్వజమెత్తారు. వైకాపా సైనికులను 'ఎంత తొక్కితే అంత రగిలిపోతారు తప్ప బెదిరింపులకు లొంగేది లేదని గుర్తుపెట్టుకోవాలని' హెచ్చరించారు. జగనన్న ఐదేళ్ళ సంక్షేమ పాలనకు ప్రస్తుతం మాటల గారడి చంద్రబాబునాయుడు పాలనను ప్రజలకు వివరించాలన్నారు. నాడు ప్రతి ఇంటికి అందిన సంక్షేమం నేడు కొందరికే పరిమితమైందన్నారు. నిబంధనలు, ఆంక్షల పేరుతో నేడు ఎందరికో సంక్షేమ ఫలాలు అందటం లేదని ఈ విషయాన్ని ప్రజలకు ప్రతి కార్యకర్త వివరిస్తూ ఓటు అడగాలని పిలుపు నిచ్చారు. నేడు నిత్యావసర సరకుల ధరలు ఆకాశానంటాయి. బియ్యం తినే పరిస్థితిలో లేదు. సామాన్యుడి బతుకు భారంగా మారిందన్నారు. చంద్రబాబు నాయుడు పాలన ఎప్పుడు వచ్చినా కరువు తథ్యమన్నారు. రాబోవు ఎన్నికలకు సంబంధించి కూటమి ప్రభుత్వానికి స్పష్టత లేదన్నారు. ముందేమో మున్సిపాలిటీలు, మండల ఎన్నికలు విడి విడిగా జరుపుతామని ప్రకటించి నేడు రెండూ ఒకే సారి జరుపుతామని చెప్పటం వారిలోని భయానికి నిదర్శనం అన్నారు. ప్రజా బలం లేక పోలీసుల్ని అడ్డం పెట్టుకొని విజయం సాధించాలనే లక్ష్యంతో ఉందన్నారు. అయితే ప్రజలు అమాయకులు కాదని అంతా గమనిస్తున్నారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మళ్ళీ జగనన్న చరిష్మా పని చేస్తుందని వైసీపి జెండా ఎగురటం ఖాయమని కార్యకర్తలు ధైర్యంగా ముందడుగు వేయాలని పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో దేవస్థానం మాజీ చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు బ్రెసుదర్శనం రెడ్డి, చెవిరెడ్డి మధుసూధనరెడ్డి, కొత్తపాటి శ్రీనివాసులురెడ్డి, అంజూరు వెంకటేష్‌బాబు, పగడాల రాజు, మున్నారాయల్‌కంతా ఉదయ్‌కుమార్, పఠాన్ ఫరీద్‌ఖాన్ ఉత్తరాజి శరవణ కుమార్, సురేష్, పిఎం చంద్ర, ఆర్కాట్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ సంస్కృత వర్సిటీ ఈసీలోకి ముగ్గురు!

### -రజనీకాంత్ శుక్ల, పి. వెంకట్రావు, రంగనాథ తాతాచార్యులకు అవకాశం



తిరుపతి విద్య, సెప్టెంబర్ 27ప్రభాతవార్త:

జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ (ఈసీ)లో ముగ్గురు అధ్యాపకులకు స్థానం లభించింది. విశ్వవిద్యాలయ అకడమిక్, పరిపాలనా వ్యవహారాల్లో కీలక నిర్ణయాలు తీసుకునే ఈసీకి ప్రొ. రజనీకాంత్ శుక్ల, ప్రొ. పి. వెంకట్రావు, డా. ఎన్. రామానుజ రంగనాథ తాతాచార్యులను నియమించారు. విశ్వవిద్యాలయంలో ప్రస్తుతం కీలక బాధ్యతలు నిర్వహిస్తున్న ఇద్దరు డీన్లతోపాటు వ్యాకరణ విభాగానికి చెందిన సీనియర్ అధ్యాపకుడికి ఈసీలో అవకాశం దక్కింది. డీన్ అకాడమిక్ అఫైర్స్‌గా, శిక్షావిభాగం ఆచార్యులుగా ఉన్న ప్రొ. రజనీకాంత్ శుక్ల, స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్ డీన్‌గా, అదే విభాగంలో ఆచార్యులుగా పనిచేస్తున్న ప్రొ. పి. వెంకట్రావు నియమితులయ్యారు. అదేవిధంగా వ్యాకరణ విభాగంలో ఆచార్యులుగా, సీనియర్ అసోసియేట్ ప్రొఫెసర్‌గా సేవలందిస్తున్న డా. ఎన్. రామానుజ రంగనాథ తాతాచార్యులు ఈసీ సభ్యత్వం పొందారు. విశ్వవిద్యాలయ నిర్ణయ ప్రక్రియలో ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్‌కు ఉన్న ప్రాధాన్యత దృష్ట్యా ఈ నియామకాలు ప్రాముఖ్యత సంతరించుకున్నాయి. నూతన సభ్యులు మూడేళ్లపాటు లేదా తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు పదవిలో కొనసాగనున్నారు. ముగ్గురి నియామకంపై విశ్వవిద్యాలయ వర్గాలు అభినందనలు తెలిపాయి.

## డిప్లొమా యువతకు 300 ఉద్యోగావకాశాలు

### -అక్టోబర్ 1న తిరుపతిలో మెగా జాబ్‌మేళా.. ఆరు కంపెనీల్లో ఎంపికలు

తిరుపతి విద్య, సెప్టెంబర్ 27ప్రభాతవార్త:



డిప్లొమా పూర్తిచేసి ఉద్యోగాన్వేషణలో ఉన్న యువతకు మంచి అవకాశాన్ని కల్పిస్తూ తిరుపతిలో మెగా జాబ్‌మేళా నిర్వహించనున్నారు. శ్రీ వెంకటేశ్వర గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాల వేదికగా అక్టోబర్ 1న ఉదయం నుంచి ఈ జాబ్‌మేళా జరగనుంది. వివిధ పరిశ్రమలకు చెందిన ఆరు బహుళజాతి కంపెనీలు హాజరై సుమారు 300 ఉద్యోగ ఖాళీలకు అభ్యర్థులను ఎంపిక చేయనున్నాయి. శ్రీసిటీ, మేనకూరు సెజ్, చెన్నై ప్రాంతాల్లోని కంపెనీలు నియామక ప్రక్రియలో పాల్గొంటాయని కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు. ఆయా కంపెనీల అవసరాలకు అనుగుణంగా అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించి ఉద్యోగాలకు ఎంపిక చేయనున్నట్లు పేర్కొన్నారు. 2023, 2024, 2025, 2026 సంవత్సరాల్లో డిప్లొమా ఉత్తీర్ణులైన యువతీ యువకులు ఈ జాబ్‌మేళాకు హాజరుకావచ్చు. వివిధ విభాగాల్లో డిప్లొమా పూర్తి చేసిన అభ్యర్థులు తమ అర్హతలకు అనుగుణంగా అందుబాటులో ఉన్న ఉద్యోగాలకు ఇంటర్వ్యూలకు హాజరయ్యే అవకాశం ఉంటుంది. ఉద్యోగాల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లి అవకాశాలు వెతుక్కోవాల్సిన అవసరం లేకుండా ఒకే వేదికపై పలు కంపెనీల ప్రతినిధులను కలిసే అవకాశం అభ్యర్థులకు లభించనుంది. ఇంటర్వ్యూకు హాజరయ్యే అభ్యర్థులకు స్పాట్ రిజిస్ట్రేషన్ సదుపాయం కూడా కల్పిస్తున్నట్లు కళాశాల అధికారులు తెలిపారు. డిప్లొమా పూర్తి చేసిన యువత ఈ అవకాశాన్ని వినియోగించుకుని జాబ్‌మేళాకు హాజరుకావాలని ప్రిన్సిపాల్ సూచించారు. జాబ్‌మేళాకు సంబంధించిన మరిన్ని వివరాల కోసం 6303578886 నంబరును సంప్రదించవచ్చు.

## సేవా కార్యక్రమాల్లో విద్యార్థులు ముందుండాలి

### -ఎస్వీ ప్రభుత్వ పాలిటెక్నిక్‌లో ఘనంగా ఎన్ఎస్ఎస్ దినోత్సవం

తిరుపతి విద్య, సెప్టెంబర్ 27ప్రభాతవార్త:




విద్యార్థులు విద్యతో పాటు సామాజిక బాధ్యతను అలవరచుకుని సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త ప్రొఫెసర్ టి. దామోదరం పిలుపునిచ్చారు. ఎస్వీ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో శనివారం ఎన్ఎస్ఎస్ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ దామోదరం మాట్లాడుతూ, సమాజం పట్ల బాధ్యత, సేవా దృక్పథం విద్యార్థి దశ నుంచే పెంపొందించుకోవాలని సూచించారు. ఎన్ఎస్ఎస్ ద్వారా నిర్వహించే సేవా కార్యక్రమాలు విద్యార్థుల్లో సామాజిక స్పృహను పెంచుతాయని, ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకునే అవకాశం కల్పిస్తాయని తెలిపారు. సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాల్లో భాగస్వాములు కావడం ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, బాధ్యతాయుతమైన ఆలోచనా విధానం పెంపొందు తాయన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎస్. శ్రీనివాసులు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు సమాజ శ్రేయస్సు కోసం కొంత సమయాన్ని కేటాయించాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్ఎస్ఎస్ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుని సామాజిక సేవలో తమ వంతు పాత్ర పోషించాలని సూచించారు. కార్యక్రమంలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, పిళ్లారిపట్టు జనరల్ విభాగం అధిపతి డా. ఎస్.వి. గౌరీశంకర్, ఎన్ఎస్ఎస్ కార్యక్రమ అధికారి పి. రాజామోహన్‌రెడ్డి పాల్గొన్నారు. ఎన్ఎస్ఎస్ కార్యక్రమాల ప్రాధాన్యత, విద్యార్థుల భాగస్వామ్యంపై వారువివరించారు. వేడుకల్లోఎన్ఎస్ఎస్‌స్వచ్ఛందసేవకులు, అధ్యాపకులు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## అంబేద్కర్ లా ఇన్‌స్టిట్యూట్ వసతులపై ప్రశంసలు



తిరుపతి విద్య, సెప్టెంబర్ 27ప్రభాతవార్త:

డా. అంబేద్కర్ గ్లోబల్ లా ఇన్‌స్టిట్యూట్‌లో న్యాయ విద్యార్థులకు కల్పిస్తున్న ఆధునిక వసతులు, బోధనా ప్రమాణాలను తెలంగాణ అడ్మిషన్స్ అండ్ ఫీ రెగ్యులేటరీ కమిటీ (టీఏఎఫ్ఆర్సీ) ఛైర్మన్, విశ్రాంత హైకోర్టు న్యాయమూర్తి ఏ.గోపాల్‌రెడ్డి ప్రశంసించారు. ఆదివారం ఇన్‌స్టిట్యూట్‌ను సందర్శించిన ఆయన, విద్యార్థుల నైపుణ్యాభివృద్ధికి అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించారు. కళాశాలలోని ఆధునిక డిజిటల్ తరగతి గదులు, సుసంపన్నమైన గ్రంథాలయం, న్యాయ విద్యార్థుల ప్రాక్టికల్ శిక్షణకు ఏర్పాటు చేసిన మూట్‌కోర్టును గోపాల్‌రెడ్డి పరిశీలించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని బోధనలో వినియోగిస్తూ, విద్యార్థుల్లో న్యాయ పరిజ్ఞానంతో పాటు వాదనా పటిమ, న్యాయ విశ్లేషణ సామర్థ్యాలను పెంపొందించేలా వసతులు కల్పించడం అభినందనీయమని పేర్కొన్నారు. అనుభవజ్ఞులైన అధ్యాపకులు విద్యార్థులకు అందిస్తున్న బోధన, మార్గదర్శ కత్వాన్ని ఆయన అభినందించారు. న్యాయ విద్యలో పుస్తక పరిజ్ఞానంతో పాటు కోర్టు వాతావరణంపై అవగాహన, ఆచరణాత్మక నైపుణ్యాలు అవసరమని, మూట్‌కోర్టు వంటి సదుపాయాలు ఆ దిశగా విద్యార్థులకు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఇన్‌స్టిట్యూట్ అభివృద్ధికి కృషి చేస్తున్న డా. ఆర్. తిప్పారెడ్డి సేవలను గోపాల్‌రెడ్డి ప్రత్యేకంగా ప్రశంసించారు. ఆయన నాయకత్వం, నిరంతర కృషితో ఇన్‌స్టిట్యూట్ న్యాయ విద్యలో ప్రత్యేక గుర్తింపు సాధించడం అభినందనీయ మన్నారు. విద్యా ప్రమాణాల పరిరక్షణ, విద్యార్థుల సమగ్ర అభివృద్ధి, అధ్యాపకుల సమన్వయంలో ప్రిన్సిపాల్ డా. బిజయ్‌కుమార్ పాత్రను కూడా అభినందించారు. న్యాయ విద్యకు అవసరమైన ఆధునిక వసతులతో పాటు అనుభవజ్ఞులైన అధ్యాపక బృందం అందుబాటులో ఉండటం విద్యార్థులకు ఎంతో ప్రయోజనకరమని ఆయన పేర్కొన్నారు. గోపాల్‌రెడ్డి సందర్శన ఇన్‌స్టిట్యూట్ యాజమాన్యం, అధ్యాపకులు, విద్యార్థులకు ప్రోత్సాహాన్ని అందించింది.

28 CTR 6:28 CTR 6.qxd 9/27/2026 11:48 PM Page 1



# తిరుపతి డివిజన్

## నోటికి వచ్చినట్లు మాట్లాడితే...సహించేది లేదు : ట్రస్టుబోర్డు చైర్మెన్



శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:

మాజీ శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి ఆలయ ప్రాంగణానికి వచ్చిన ఆలయానికి సంబంధించి 'నోటికి వచ్చినట్లు మాట్లాడితే సహించేది లేదు ' అని ధర్మకర్తల మండలి చైర్మెన్ కొట్టెసాయి ప్రసాద్, సభ్యులు నాగరాజు, శైలజలు ఖండించారు ఆదివారం ఆలయ సమావేశం హాలులో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ శ్రీకాళహస్తీశ్వరాలయానికి సంబంధించిన అనుబంధ ఆలయం కుమారస్వామి తిప్ప వద్ద ఓ వ్యక్తి కొండను తొలుస్తున్నట్లు వచ్చిన సమాచారం మేరకు ఆలయ సిబ్బంది అక్కడకు వెళ్ళి ఆపటానికి ప్రయత్నించారన్నారు. అయితే మాజీ శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి దేవస్థానం పట్టించుకోనట్లు ఆయనే స్పందించినట్లు గురివింద సామెతను గుర్తు తెస్తున్నట్లు మాట్లాడటం శోచనీయం అన్నారు. తరువాత శ్రీకాళహస్తి తహశీల్దార్ టివి సుబ్రమణ్యం ఆర్‌డిఓ భానుప్రకాష్‌రెడ్డి ఆదేశాలతో సంఘటనా స్థలానికి వెళ్ళి పరిశీలించారన్నారు.ఇక్కడ సర్వే జరిపి ఆలయ భూమి పరిధిలో కంచె వేయటానికి అధికారులు నిర్ణయం తీసుకున్నారన్నారు. ఆక్రమణలకు సంబంధించి తామే మొదట స్పందించామని తరువాత మాజీ శాసనసభ్యుడు తమ ఉనికిని చాటుకోవటానికిఆలయ ఆవరణలోకి వచ్చి ఇష్టం వచ్చినట్లు మాట్లాడటం తగదన్నారు.

ఆలయంలో రాజకీయాలు మట్లాడవచ్చా?:

ఆలయాలు పవిత్రతకు నిలయాలు కదా ఇక్కడ రాజకీయ మీడియా సమావేశాలు జరుప వచ్చా అని మాజీ మున్సిపల్ వైస్ చైర్మెన్ సి.జయగోపాల్ ప్రశ్నించారు. ఏదైనా రాజకీయ విమర్శలు,ఆరోపణలు,ఖండనలు బయట మాట్లాడుకోవచ్చునని అయితే ఏకంగా ఆలయ సమావేశం హాలులో చైర్మెన్ కొట్టెసాయి ప్రసాద్ మరి ఇద్దరు సభ్యులు మాట్లాడటం రాజకీయ విమర్శలు చేయటం చేయవచ్చునని వివరించారు. ఇలాంటి నిర్ణయాలతో ఆధ్యాత్మిక చింతన ఆలయాలు అభాసుపాలౌతాయని జయగోపాల్ విమర్శించారు.

## బ్యాంకు ఉద్యోగుల సమ్మెకు సిపిఐ సంపూర్ణ మద్దతు

– బ్యాంకు ఉద్యోగుల డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలి

తిరుపతి క్రైమ్, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:



సెప్టెంబర్ 28 నుంచి 30వ తేదీ వరకు బ్యాంకు ఉద్యోగులు, అధికారుల సంఘాలు చేపడుతున్న మూడు రోజుల దేశవ్యాప్త సమ్మెకు భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఈ సందర్భంగా సిపిఐ తిరుపతి జిల్లా కార్యదర్శి పి.మురళి మాట్లాడుతూ బ్యాంకు ఉద్యోగులు, అధికారుల న్యాయమైన సమస్యలను ప్రభుత్వం, బ్యాంకు యాజమాన్యాలు సానుకూలంగా పరిశీలించి పరిష్కరిం చాలని డిమాండ్ చేశారు. బ్యాంకుల్లో వారానికి ఐదు రోజుల పనిదినాల విధానాన్ని అమలు చేయాలని ఉద్యోగ సంఘాలు చాలా కాలంగా కోరుతున్న ప్పటికీ సమస్యకు పూర్తి స్థాయి పరిష్కారం లభించలేదన్నారు. బ్యాంకు ఉద్యోగులపై పనిభారం పెరుగుతున్న నేపథ్యంలో ఉద్యోగుల సంక్షేమం, మెరుగైన పని పరిస్థితులు, పెన్షన్‌కు సంబంధించిన సమస్యలు, పెండింగ్‌లో ఉన్న సేవా సంబంధిత సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఉద్యోగ సంఘాలతో ప్రభుత్వం చర్చలు జరిపి సమస్యలకు పరిష్కారం చూపాలని కోరారు. బ్యాంకు ఉద్యోగుల సమ్మెకు సిపిఐ శ్రేణులు సంపూర్ణ సంఘీభావం తెలియజేస్తాయని, కార్మికుల న్యాయమైన హక్కుల కోసం జరిగే పోరాటాలకు పార్టీ అండగా ఉంటుందని సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి తెలిపారు.

## బాలాజీ రైల్వే డివిజన్ సాధన ఉద్యమానికి...

ఆటో యూనియన్ల పూర్తి సంఘీభావం



తిరుపతి హెల్త్, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:

తిరుపతి కేంద్రంగా బాలాజీ రైల్వే డివిజన్‌ను తక్షణమే ఏర్పాటు చేయాలని కోరుతూ సాగుతున్న పోరాటానికి వివిధ ఆటో యూనియన్ నాయకులు పూర్తి మద్దతు ప్రకటించారు. ఆదివారం బాలాజీ రైల్వే డివిజన్ సాధన సమితి కన్వీనర్ కుప్పాల గిరిధర్ కుమార్ నివాసానికి తిరుపతి రైల్వే స్టేషన్, విష్ణు నివాసం, తిరుచానూరు రైల్వే స్టేషన్ల పరిధిలోని వివిధ ఆటో యూనియన్ నాయకులు తరలివచ్చారు. బాలాజీ రైల్వే డివిజన్ సాధన కోసం గిరిధర్ కుమార్ చేస్తున్న నిరంతర కృషిని అభినందిస్తూ, రాబోయే పోరాటాల్లో ప్రత్యక్షంగా పాల్గొంటామని ముక్తకంఠంతో సంఘీభావం తెలియజేశారు.

– తిరుపతి అభివృద్ధికే బాలాజీ రైల్వే డివిజన్

– కన్వీనర్ గిరిధర్ కుమార్

ఈ సందర్భంగా సాధన సమితి కన్వీనర్ కుప్పాల గిరిధర్ కుమార్ మాట్లాడుతూ తిరుపతిని కేంద్రంగా చేసుకుని బాలాజీ రైల్వే డివిజన్ ఏర్పాటు చేస్తే ఈ ప్రాంత సమగ్ర రూపురేఖలు మారిపోతాయని స్పష్టం చేశారు. స్థానిక యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెండుగా పెరుగుతాయి. వ్యాపార వేత్తలకు, చిన్న తరహా వర్తకులకు వ్యాపారాలు మరింత విస్తరించే అవకాశం లభిస్తుంది. రోజువారీ ప్రయాణికులు, విద్యార్థులు, అలాగే తిరుమల శ్రీవారి దర్శనానికి వచ్చే లక్షలాది మంది భక్తులకు మౌలిక వసతులు, రైల్వే సేవలు మరింత అందుబాటులోకి వస్తాయి. ఈ ప్రాంత ఆర్థిక వికాసానికి, సర్వతోముఖాభివృద్ధికి బాలాజీ రైల్వే డివిజన్ ఎంతో కీలమని ఆయన వివరించారు.

– పోరాటానికి సిద్ధమన్న ఆటో యూనియన్లు

గిరిధర్ కుమార్ మాటలకు ఆటో యూనియన్ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ, బాలాజీ రైల్వే డివిజన్ సాధించే వరకు ఎంతటి పోరాటానికైనా సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేయడానికి పూర్తి తోడ్పాటు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తిరుపతి రైల్వే స్టేషన్, విష్ణు నివాసం, తిరుచానూరు రైల్వే స్టేషన్ ఆటో యూనియన్ నాయకులు ఓబుల్ రెడ్డి, నవీన్, రైల్వే బాల, సూరి, రమేష్, వెంకటరమణ, కుమార్,
గోవింద్ రెడ్డి, ప్రభాకర్ యాదవ్, పార్వతి, తులసి, తదితరులు పాల్గొన్నారు.

## సేవా సంకల్ప అభియాన్ విజయవంతం చేయాలి

-బిజెపి జాతీయ ఉపాధ్యక్షుడు రామ్ మాధవ్



తిరుపతి,సెప్టెంబర్ 27ప్రభాతవార్త: దేశవ్యాప్తంగా చేపట్టిన సేవా సంకల్ప అభియాన్ కార్యక్రమాలను మరింత ఉత్సాహంగా విజయవంతంగా పూర్తి చేయాలని బిజెపి జాతీయ ఉపాధ్యక్షుడు వారణాసి రామ్ మాధవ్ కోరారు.అక్టోబర్ 7వ తేదీకి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ముఖ్యమంత్రి , ప్రధాన మంత్రి పదవులలో అద్భుతమైన 25 సంవత్సరాల సుపరిపాలనను పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. మన రాజకీయ ప్రయాణం పదవుల కోసం కాకుండా నిజమైన ప్రజా సేవల కోసమేనని, మోదీ నాయకత్వ శైలిని ప్రపంచ దేశాల నాయకులు కొనియాడు తున్నారని ఆయన తెలిపారు.ఆదివారం ఉదయం బిజెపి జాతీయ ఉపాధ్యక్షుడు రామ్ మాధవ్ తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకుని తిరుపతిలోని జిల్లా పార్టీ కార్యాలయాన్ని సందర్శించారు.జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్ అధ్యక్షతన పార్టీ కార్యకర్తలతో కలిసి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నిర్వహించిన మన్ కీ బాత్ 138వ ఎపిసోడ్‌ను వీక్షి ంచారు.బిజెపి నేతలు కోలా ఆనంద్, రమేష్ నాయుడు,జల్లి మధుసూధన్, మునిసుబ్రమణ్యం,గాలి పుష్పలత తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తిరుపతిలో మైనర్ బాలిక మిస్సింగ్!



తిరుపతి క్రైమ్, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:

స్నేహితురాలు ఇంటికి వెళ్లిన 14 సంవత్సరాల మైనర్ బాలిక తప్పిపోయిన ఘటన ఈస్ట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కొర్లగుంటలో చోటు చేసుకుంది. ఈస్ట్ ఎస్ఐ స్వాతి సమాచారం మేరకు తిరుపతి కొర్లగుంటకు చెందిన మైనర్ బాలిక తన స్నేహితురాలని కలవడానికి తన నివాసానికి శుక్రవారం వెళ్లారు. అయితే ఎంతసేపటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు అన్నివైపులా గాలించిన ఆచూకీ దొరకలేదు. మరుసటి రోజు అయినా కూడా తన కూతురు జాడ తెలియకపోవడంతో తల్లి యశోద తిరుపతి ఈస్ట్ పోలీసులను సంప్రదించి కేసు నమోదు చేశారు. తల్లి ఫిర్యాదు మేరకు ఎస్సై స్వాతి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఫోటోలో చూపినటువంటి బాలిక ఆచూకీ ఎవరికైనా తెలిసినట్లయితే తిరుపతి ఈస్ట్ పోలీసులకు సమాచారం తెలపాలని విజ్ఞప్తి చేశారు.



## ఆపరేషన్ త్రిశూల్‌పై ప్రజలకు అవగాహన

తిరుపతి క్రైమ్, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త :

తిరుపతి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కొత్తూరు పంచాయతీలో ఆపరేషన్ త్రిశూల్ కార్యక్రమంలో భాగంగా తిరుపతి రూరల్ సీఐ మద్దయ్య ఆచారిపోలీస్ సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలు, మహిళలు బాలికల భద్రత, రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై ప్రజలకు అవగాహన కల్పించారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, మహిళలు, బాలికల భద్రత పట్ల ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ద్విచక్రవాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ సురక్షితంగా ప్రయాణించాలని తెలిపారు. ప్రజల భద్రత, నేరాల నివారణ,

## కిసాన్ మోర్చా ఇన్చార్జ్ సిద్దులయ్యకు సన్మానం



వరదయ్యపాలెం, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కిసాన్ మోర్చా ఆఫీస్ బేరర్‌గా, చిత్తూరు జిల్లా ఇన్చార్జ్‌గా నియమితులైన వరదయ్యపాలెం మండల వాసి టి. సిద్దులయ్యకు వరదయ్యపాలెం మండల కేంద్రంలో ఆదివారం బిజెపి జనసేన తెలుగుదేశం పార్టీలు ఘన సన్మానం జరిగింది. వరదయ్యపాలెం మండల బిజెపి అధ్యక్షులు కె. దిలీప్ రాయల్, మాజీ మండల అధ్యక్షులు వేలూరు పురుషోత్తం ఆధ్వర్యంలో కెబిజి కళ్యాణ మండపంలో జరిగిన ఈ కార్యక్రమంలో సత్యవేడు నియోజకవర్గ బిజెపి, జనసేన, టిడిపి నాయకులు పాల్గొని సిద్దులయ్య ని శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ, క్లస్టర్ ఇంచార్జ్, నిర్మల్ కుమార్, మాట్లాడుతూ నేను చదువుకునేటప్పుడు నుంచి సిద్దలయ్య బిజెపి పార్టీలోనే ప్రతినిత్యం ప్రజల కోసం మంచి చేయాలని ప్రతినింతం ఆలోచించే వ్యక్తి అని తెలిపారు ఆయన మరో ఎన్నో ఉన్నత పదవులు రావాలని కోరుకుంటున్నాను అని తెలిపారు. అదేవిధంగా జనసేన పార్టీ చిత్తూరు,తిరుపతి జిల్లా జనసేన కార్యదర్శి తడ శ్రీనివాసులు మాట్లాడుతూ సిద్ధలయ్య చాలా మంచి వ్యక్తి మనసున్న వ్యక్తి ఇంకా ఎన్నో పదవులు అలంకరించాలని కోరుకుంటున్నాను అని తెలిపారు. అనంతరం సిద్దులయ్య మాట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లా బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. రైతు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు, కే దిలీప్ రాయల్, ఉపాధ్యక్షులు, సుబ్రహ్మణ్యం, గోపి, లోకేష్, బివిఎంసి నెంబర్ గుత్తి త్యాగరాజు, జనరల్ సెక్రటరీ వేలూరు సూర్యనారాయణ, జిల్లా ఓబీసీ మోర్చా కార్యదర్శి ఆర్ మురళి, కమ్యూనిటీ ఇంచార్జ్ వాసురెడ్డి, జిల్లా యువ మోర్చా ఉపాధ్యక్షులు అన్వేష్ యు మోర్చా అధ్యక్షులు కల్లూరు మల్లికార్జున్, ఎస్సీ మోర్చా అధ్యక్షులు, యేసు, కిసాన్ మోర్చా అధ్యక్షులు, అంకయ్య, సీనియర్ నాయకులు బి ప్రసాద్, మైనార్టీ అధ్యక్షులు ఎం. జయంత్ కుమార్, కార్యదర్శి హరిబాబు, బిజెపి నాయకులు బి. మధు పోలూరు భాస్కర్, రాజ్ మోహన్ బాబు, వినోద్, మోహన్ శెట్టి, ఆకాశం తులసి రామ్, సుధా, కేవీపీ పురం నాగలాపురం అధ్యక్షులు అయ్యప్పన్ బాబు, ఓబిసి మోర్చా ఉపాధ్యక్షులు ఆనంద్ నాయుడు, సీనియర్ నాయకులు సత్యనారాయణ రెడ్డి, బిజెపి నాయకులు, జనసేన నాయకులు పసుపులేటి విజయకుమార్, తెలుగుదేశం నాయకులు కోటి మేస్త్రి, బూత్ అధ్యక్షులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## పన్నులను సకాలంలో చెల్లించండి



శ్రీకాళహస్తి, సెప్టెంబర్27 ప్రభాతవార్త:

పురపాలక సంఘానికి చెల్లించాల్సిన ఇంటి పన్నులు, ఖాళీజాగా పన్నులు,కొళాయి పన్నులను సకాలంలో చెల్లించి పురపాలక సంఘ అభివృద్ధికి సహకరించాలని మున్సిపల్ కమిషనర్ కెవి క్రిష్ణారెడ్డి తెలిపారు. సెప్టెంబర్ నెల ముగియనున్నందుకు మరో 3 రోజులే వున్నందున, అక్టోబర్ నెల వడ్డీనుంచి మినహాయింపు పొందేందుకు పన్నులను చెల్లించాలని కమిషనర్ తెలిపారు. పన్నులను సచివాలయంలోగానీ పురపాలక సంఘము నందు ఏర్పాటు చేసిన కౌంటర్ నందు గానీ, ఆన్‌లైన్‌నందుగానీ చెల్లించవచ్చునని కమిషనర్ తెలిపారు.

### టౌన్‌బ్యాంకు బంద్ లేదు... పని చేస్తుంది: చైర్మెన్

జాతీయ బ్యాంకు ఉద్యోగుల సమ్మెతో నాలుగు రోజుల పాటు బ్యాంకు లావాదేవిలు స్థంభించిపోతాయని అయితే శ్రీకాళహస్తిలోని శ్రీకాళహస్తి కో ఆపరేటివ్ టౌన్ బ్యాంకు పని చేస్తుందని చైర్మెన్ షేక్ ఖాదర్‌బాషా, సిఇఓ ధనంజయులు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. శ్రీకాళహస్తిలోని అన్ని జాతీయ బ్యాంకుల ఉద్యోగులు సమ్మెలో వెళ్ళటంతో బ్యాంకు లావాదేవిలు స్థంభించిపోతాయన్నారు.ఈ నేపథ్యంలో స్థానిక ఖాతాదారుల సౌకర్యార్థం టౌన్‌బ్యాంకు పని చేస్తుందని ఖాతాదారులకు సేవలందిస్తామని వివరించారు.ఈ నెల 28 నుంచి 30వ రకు టౌన్‌బ్యాంకులో అన్ని బ్యాంకులకు సంబందించిన సేవల్ని అందిస్తామని వారు తెలిపారు. ఖాతాదారుల సౌకర్యమే లక్ష్యంగా పని చేస్తున్నామన్నారు.ఈ అవకాశాన్ని ఖాతాదారుల సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

### ఆలయానికి విరాళం

శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 27 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి చెన్నై వాసులు విరాళం అందించారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి పొరుగున ఉన్న తమిళనాడు,కర్నాటక రాష్ట్రాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో వస్తున్నారు. ఇక్కడి ఆలయంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకంలో భోజనం చేసిన వారు తప్పక విరాళాలు అందిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆదివారం చెన్నైకు చెందిన కె.సంతనం కుటుంబసభ్యులతో స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు.నిత్యానదాన పథకంలో భోజనం చేసారు. తరువాత డోనేషన్ల కౌంటర్లను పర్యవేక్షిస్తున్న నాగయ్యను కలసి విరాళం అందించుటకు కోరారు. తమిళనాడు వాసులు నిత్యాన్నదాన పథకానికి రూ.50,001 ఇవ్వటం గమనించదగ్గ విషయం విరాళాన్ని ఆలయ ఇఓ వెంకటేశులు, బోర్డు సభ్యులు నాగరాజు నాగయ్య, కిషోర్, తదితరులు పాల్గొన్నారు.విరాళం అందించిన తమిళనాడు వాసులకు వేదపండితులచే ప్రత్యేకాశీర్వచనంతో పాటు స్వామి అమ్మవార్ల తీర్థ ప్రసాదాలను అందించారు.

## 11 నుంచి దేవీ నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:

శ్రీకాళహస్తీశ్వరాలయంలోనూ, అనుబంధ ఆలయాల్లో అక్టోబర్ 11 నుంచి దేవీ నవరాత్రి మహోత్సవాలు ప్రారంభం అవుతాయని ఆలయ ఇఓ బికె వెంకటేశులు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు.11న ఉత్సవాలు ప్రారంభం సందర్భంగా ఆలయంలో వెలసిన దేవేరి జ్ఞాన ప్రసూనాంబ గర్భాలయం వద్ద ప్రదోష కాలాభిషేకం తరువాత అమ్మవారి గర్భాలయంలో తొమ్మిది కలశాలను ఏర్పాటు చేయబడుతుందన్నారు.అలాగే 20న పార్వేట ఉత్సవం నిర్వహిస్తామన్నారు. భక్తులకు ఇబ్బంది లేకుండా 11 నుంచి 20 వరకు సాయంత్రం నిర్వహించే అభిషేకం టిక్కెట్లు, దీపారాధన టిక్కెట్లును తాత్కాలికంగా రద్దు చేయబడిందనిఇఓ పేర్కొన్నారు.

## విద్యార్థుల ప్రతిభకు ఉపాధ్యాయుడి ప్రోత్సాహం

కేవీబీపురం, సెప్టెంబరు 27 ప్రభాతవార్త:

కేవీబీపురం జడ్పీలో ఉపాధ్యాయుడు కూనాటి సురేష్ విద్యార్థులప్రతిభను వెలికి తీసేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. చదువుతో పాటు రాత, క్రమశిక్షణ,వ్యక్తిత్వ వికాసంపై దృష్టి సారిస్తున్నారు. ఇంగ్లీష్ రైటింగ్‌లో వెనుకబడిన విద్యార్థుల కోసం సొంత నిధులతో ప్రత్యేక శిక్షణ ఇప్పిస్తూ మార్పు తీసుకొచ్చారు. ఇటీవల మండల స్థాయి విజ్ఞాన సదస్సులో ప్రజ్వల్‌రాజు, ఎన్.ఝాన్సీ మేరీ ప్రథమ, ద్వితీయ బహుమతులు సాధించారు.

## కేవీబీపురం స్పెషల్ ఆఫీసర్‌గా సుస్మితారెడ్డి

కేవీబీపురం, సెప్టెంబరు 27 ప్రభాతవార్త:

తిరుపతిజిల్లాలోని మండలాలకు ప్రత్యేకాధికారులను నియమిస్తూ కలెక్టర్ వెంకటేశ్వర్ ఆదేశాలు జారీ చేశారు. కేవీబీపురం మండల ప్రత్యేకాధికారిగా శ్రీకాళహస్తి డీఎల్‌డీవో సుస్మితారెడ్డి నియమితులయ్యారు. కొత్త ప్రజాప్రతినిధులు బాధ్యతలు చేపట్టే వరకు, గరిష్టంగా ఆరు నెలల కాలపరిమితి వరకు ఆయన కొనసాగనున్నారు. మండల పరిషత్ పదవీ కాలం ఈ నెల 23తో ముగియడంతో ఈ నియామకాలు చేపట్టారు.

## శేషాచల జీవ వైవిధ్యంపై అవగాహన కార్యక్రమం

తిరుపతి, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:

శేషాచల జీవ వైవిధ్యంపై ప్రజల్లో అవగాహన పెంపొందించే లక్ష్యంతో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమం ఆదివారం ఎస్వీ యూనివర్సిటీలో ఘనంగా జరిగింది. రాష్ట్ర అటవీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి విద్యార్థులు, అధ్యాపకులు, ప్రకృతి ప్రేమికులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. కార్యక్రమాన్ని ప్రారంభించిన ప్రముఖులు జీవ వైవిధ్య పరిరక్షణ అవసరాన్ని స్పష్టంగా వివరించారు. శేషాచల అరణ్య ప్రాంతం అరుదైన వృక్షజాలం, జంతుజాలానికి నిలయమని, వాటి సంరక్షణలో ప్రతి ఒక్కరి బాధ్యత ఉందని సూచించారు. పర్యావరణ సమతుల్యత కాపాడటంలో ప్రజల భాగస్వామ్యం కీలకమని పేర్కొన్నారు.విద్యార్థుల్లో ప్రకృతి పట్ల చైతన్యం పెంపొందించేందుకు పలు కార్యక్రమాలు చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. భవిష్యత్ తరాలకు పర్యావరణ పరిరక్షణ విలువలు చేరవేయడం లక్ష్యంగా ఈ అవగాహన కార్యక్రమాలు కొనసాగుతాయని చెప్పారు.ఈ సందర్భంగా నిర్వహించిన చర్చా కార్యక్రమంలో నిపుణులు జీవ వైవిధ్యం ప్రాధాన్యం, అటవీ సంపద పరిరక్షణ మార్గాలపై వివరించారు. కార్యక్రమంలో అధికారులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఓహెచ్‌ఎస్‌ఆర్ ట్యాంకుల శుభ్రతకు ప్రత్యేక చర్యలు

– తాగునీటి సరఫరాపై దృష్టి సారించిన పంచాయతీ ఈఓ, డిప్యూటీ ఎంపీడీఓ



వరదయ్యపాలెం, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:

వరదయ్యపాలెంలో పంచాయతీ ప్రజలకు పరిశుభ్రమైన, సురక్షితమైన తాగునీటిని అందించేందుకు అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. వరదయ్యపాలెం పంచాయతీ పరిధిలోని (ఓవర్ హెడ్ సర్వీస్ రిజర్వాయర్) ట్యాంకులను శుభ్రపరిచే పనులు చేపట్టారు. తాగునీటి ట్యాంకుల్లో పరిశుభ్రతను పాటించడం ద్వారా ప్రజలకు నాణ్యమైన నీటిని అందించవచ్చని అధికారులు తెలిపారు. వరదయ్యపాలెం పంచాయతీ ఈఓ, డిప్యూటీ ఎంపీడీఓ బసిరెడ్డి ట్యాంకుల శుభ్రత పనులతో పాటు తాగునీటి సరఫరా పరిస్థితిపై ప్రత్యేకంగా పర్యవేక్షణ చేస్తున్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తాగునీటి సరఫరాను నిరంతరం పర్యవేక్షిస్తూ, అవసరమైన చోట తక్షణ చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు.